

## రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 31
సహార్
ఉ॥ 04 : 46




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 31, మార్చి 2023 — 16 పేజీలు








# కళ్యాణం కమనీయం

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని భక్తులు తిలకించారు. వేద పండితులు శ్రీరామనవమి, శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ విశిష్టతను భక్తులకు తెలియజేశారు. హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగ శ్రీరామ నవమిని, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఎంతో విశిష్టత, ప్రాముఖ్యత ఉందన్నారు.

వివరాలు లోపలి పేజీల్లో

## క్షణం.. క్షణం భయం భయం

## రెచ్చి పోతున్న వీధి కుక్కలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:
వీధి కుక్కలు రెచ్చిపోయి జగిత్యాల జిల్లాలో స్వైర విహారం చేస్తున్నాయి. మనుష్యులు, పశువులు, వాహనదారులపై వెంబడిస్తూ దాడులు చేసి గాయపర్చిన సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

ప్రతి రోజు రోడ్ల వెంట వెళ్లుతున్న వారిపై దాడులు
పశువుల పై దాడులు
ఇప్పటికి అనేక గొర్రెలు, మేకలు పశువులు మృతి
బయాందోదళనలో ప్రజలు, రైతులు, గొర్రెల కాపరులు
పశువైద్య శాఖలో ఏఆర్‌వి వ్యాక్సిన్ కొరత
పశువైద్య సబ్ సెంటర్లలో ఫ్రీజ్‌లు లేని వైనం
కుక్కలకు వేసవి కాలంలో ర్యాబిస్ వ్యాధి ఎక్కువగా వస్తుంది
ఇంత జరుగుతున్న పట్టించుకోని జిల్లా యంత్రాంగం



2 లో..

## బొగ్గు గనుల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం..?

2లో...



పేలుడు పదార్థాల పర్యవేక్షణాధికారి నియమకమెప్పుడో
అధికారి లేమితో
18 ఓపెన్‌కాస్టుల్లో, 24 అండర్‌గ్రౌడ్స్‌లో బ్లాస్టింగ్

**రామగిరి, మార్చి30, ప్రభాతవార్త:** సింగరేణి వ్యాప్తంగా ఉన్న 18ఓపెన్ కాస్టుల్లో, 24 అండర్‌గ్రౌడ్‌ల్లో బొగ్గుగనుల్లో నిత్యం బొగ్గు ఉత్పత్తి కొరకు పేలుడు పదార్థాలతో భారీ స్థాయిలో సంబంధిత ఇన్స్‌పెక్టర్ ఆఫ్‌మైన్స్ నిబంధలు పాలిస్తూ బ్లాస్టింగ్ జరుగుతుంది.

## జోరుగా మట్టి దందా

2లో...

పట్టించుకోని జిల్లా పాలానాధికారిణి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి నియోజక వర్గంలోని కురుమపల్లి గ్రామ పంచాయతీలో ఎయిర్ పోర్టు పక్కన ఉన్న డంపింగ్ యార్డు నిర్మించారు.







**జనసంద్రంగా మారిన శ్రీ మహాశక్తి ఆలయ ప్రాంగణం**
**వేడుకల్లో పాల్గొన్న ఎంపి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్, ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం కరీంనగర్‌లోని మహిమాన్విత క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. దేవాలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించారు. అలాగే కళ్యాణ మహోత్సవ వేడుకను తిలకించడానికి అశేష సంఖ్యలో వేలాదిగా భక్తులు తరలిరావడంతో శ్రీ మహాశక్తి దేవాలయ ప్రాంగణం భక్తజనసంద్రంతో కిటకిటలాడి శ్రీ రామ నామ స్మరణతో మార్మోగింది. కళ్యాణానికి హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్న ప్రసాదాన్ని అందించారు. శ్రీ సీతారామ కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయంలో నిర్వహించిన కేబి శర్మ సంగీత విభావరి కార్యక్రమం భక్తులను అలరించింది. శ్రీ సీతారామ కళ్యాణం సందర్భంగా ఆలయ పురోహితులు, వేద పండితులు శ్రీరామనవమి, శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ విశిష్టతను భక్తులకు తెలియజేశారు. హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగ శ్రీరామ నవమిని, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఎంతో విశిష్టత, ప్రాముఖ్యత ఉందన్నారు. ముఖ్యంగా శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి,, పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో, అభిజిత్ ముహూర్తంలో త్రేతాయుగంలో జన్మించారని, 14 సంవత్సరాల అరణ్యవాసం, రావణ సంహార అనంతరం శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడయ్యాడని వివరించారు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగిందని, శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈ రోజునే జరిగిందని, అందుకే చైత్ర శుద్ధ నవమి నాడు భారతీయులందరూ పరమ పవిత్రమైన రోజుగా భావించి శ్రీరామ నవమి వేడుకలను, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా, రమణీయంగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తోందని తెలిపారు. లోక కళ్యాణం, సకల జన లోక సంరక్షణే శ్రీరామనవమి, శ్రీ సీతారాముల పర్వదిన పరమార్థం అన్నారు.

**ఇల్లందకుంటలో:** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో గురువారం సీతారాములు కళ్యాణం అంగరంగవైభవంగా జరిగింది. ఉదయం తొమ్మిది గంటల నుండి కళ్యాణతంతు ప్రారంభమైంది. మొదటగా సీతారాముల కళ్యాణంలో ఎంతో ప్రత్యేకతను సంతరించుకొనే తలంబ్రాలు కలిపే ఘట్టంలో తలంబ్రాలను మహిళలు, అర్చకులు సిద్ధం చేశారు. సీతారాముల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజల అనంతరం పసుపు కొమ్ములు దంచే కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అత్తర్, గులాల్, బుక్క,పసుపు, కుంకుమ,పన్నీరు వంటి సుగంధ ద్రవ్యాలతో తలంబ్రాలను సిద్ధం చేశారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, పండితుల వేద మంత్రోత్సరణల మధ్య కార్యక్రమం కొనసాగింది. డోలోత్సవం, వసంతోత్సవాలతో శ్రీరాముడిని పెండ్లికొడుకుని చేశారు. పూజాకార్యక్రమాలు ముగిసిన అనంతరం స్వామి వారి తలంబ్రాలను కలిపారు. కళ్యాణ మూర్తులను దేవస్థానం నుండి ఊరేగింపుగా వేద మంత్రోచ్ఛరణల నడుమ ఆలయ ప్రాంగణంలోని కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కళ్యాణవేదికపై ఆశీనులను చేశారు. ఆ తర్వాత శాస్త్రోక్తంగా వేద పండితుల మంత్రోత్సరణల మధ్య అపురూప ఘట్టమైన సీతారాములు కళ్యాణాన్ని జరిపించారు. పెండ్లి కూతురిగా ముస్తాబయిన సీతమ్మ తల్లి మెడలో రాములోరు మంగళసూత్రధారణ చేశారు. సరిగ్గా పునర్వసు నక్షత్రం అభిజిత్ లగ్న సుముహూర్తాన స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరిగింది. వేదికపై పెండ్లి కుమారుడిగా రాముడిని, పెండ్లి కూతురుగా సీతమ్మ తల్లిని దర్శించుకొని భక్తజనం తన్మయత్వంలో మునిగిపోయారు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడి కళ్యాణ వైభవాన్ని కన్నులారా చూసేందుకు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. సీతారాముల కళ్యాణాన్ని భక్తులు ఆద్యంతం రెప్పవాల్చకుండా వీక్షించారు. ఆలయ ప్రాంగణం శ్రీరామనామ స్వరణతో మారుమ్రోగింది. కళ్యాణాంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణాన్ని చూసేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆలయ ఇన్‌చార్జ్ ఈవో ఉడుతల వెంకన్న అన్ని సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా మండల ఎస్ఐ తోట తిరుపతి పటిష్ఠ భద్రతను అందించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఎమ్ఎల్‌సి పాడి కౌశిక్‌రెడ్డి, మాజి ఎంపి బోయినిపల్లి వినోద్‌కుమార్, హుజురాబాద్ ఎమ్ఎల్ఏ మాజి మంత్రి ఈటల రాజేందర్, రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బల్మూరి వెంకట్, కరీంనగర్ జిల్లా జెడ్‌పీచైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఇల్లందకుంట మండల ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, ఇల్లందకుంట మండల సర్పంచ్ కంకణాల శ్రీలత, ఎంపిటిసి దంసాని విజయ కుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మోటపోతుల ఐలయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# క్షణం క్షణం భయం భయం

మొదటి పేజి తురువాయి..

దీంతో జగిత్యాల జిల్లాలో క్షణం క్షణం భయం భయం గా ప్రజలు భయాందోళన చెందుతున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కొరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి ఐదు మున్సిపాల్టిలతో, 18 మండలాలతో పాటు రెండు కొత్త మండలాలలో వీది కుక్కల బెడద ఎక్కువ కావడంతో పాటు పశువులు బర్రెలు, అవులపై గొర్రెలు, మేకలపై దాడులు చేసి గాయ పరచడంతో అవి తీవ్ర గాయల పాలై మృతి చెందుతున్నాయి. అంతే కాకుండా రోడ్డు వెంట వెళ్లు తున్నా చిన్న పిల్లపై, పెద్ద మనుష్యులపై దాడి చేస్తు కరవడంతో తీవ్ర గాయలై చికిత్సలు చేయించుకోవడం జరుగుతుంది. జగిత్యాల పట్టణంలోని ఋకవాడ, అర్‌డిఓ కార్యాలయం వెనుకవైపు, కృష్ణనగర్, బైపాస్ రోడ్డు, అరవింద్ నగర్, సాయిబాబా గుడి, విద్యానగర్, హనుమాన్ వాడ, విజయపురి, గోవిందుపల్లే, బాలాజీటాకీస్, గాందినగర్, దరూర్‌క్యాంప్, కాపువాడ తదితర ప్రాంతాలలో వీది కుక్కలు రోడ్ల పై సంచరిస్తు గుంపులుగా ఉంటు దాడులు చేస్తున్నాయి.

**ఏఅర్‌వి వ్యాక్సిన్ కొరత...:** జగిత్యాల జిల్లాలో ప్రతి మండలంలో గత నెల రోజుల నుండి పశువులను, గొర్రెలకును మెకల పై కుక్కలు దాడులు చేయడంతో మృతి చెందగా కొన్ని ప్రాణపాయ స్థితిలో ఉంటు చికిత్స పొందుతున్నాయి, వాటికి ఏర్‌వి వ్యాక్సిన్ 5 డోసులు తప్పని సరిగా వేయాలి మొదటి డోసు కుక్క కరిచిన 24 గంటల లోపు, రెండవ డోసు 3 వ రోజున, మూడవ డోసు 7 వ రోజున నాలగవ డోసు 18 వ రోజున, 5 డోసు 21 వ రోజు వ్యాక్సిన్ వేయాల్సి ఉంటుంది, కాని పశువైద్యశాఖలో ఏఅర్‌వి వ్యాక్సిన్ పూర్తి స్తాయిలో లేక పోవడం రెండు డోసులు మాత్రం వేసి పింపిచి వేస్తున్నారు.

**పశువైద్య సబ్ సెంటర్లలో ఫ్రీజ్‌ల లేని వైనం..**జగిత్యాల జిల్లాలో పశువైద్య సబ్ సెంటర్ల 53 ఉండగా, సుమారు 51 సబ్ సెంటర్లలో ఫ్రీజ్‌లు లేవు, కొన్ని సెంటర్లలో విదుద్యత్ సౌకర్యంలేదు. అలాగే మండల కేంద్రాలలో ప్రథమిక పశువైద్య సెంటర్‌లు (పివిసి) లలోవిద్యుత్ సౌకర్యం ఉన్న కొన్ని సెంటర్‌లలో ఫ్రీజ్‌లు లేక తీవ్ర ఇబ్బందులు ఏదురౌతున్నాయి. కాగా ఏఅర్‌వి వ్యాక్సిన్ ఎక్కడ బద్ర పరుస్తున్నారో తెలియడం లేదు. వ్యాక్సిన్ వేసిన పని చేయక పోవడంతో మృతి చెందే అవకాశాలు ఉంటాయి.

**వేసవిలో కుక్కలకు ర్యాబిస్ వ్యాది ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది..**

**పట్టించుకోని జిల్లా యాంత్రంగం..** గత నెల రోజుల నుండి వీది కుక్కలు జిల్లా వ్యాప్తం పట్టణాల్లో, గ్రామాలలో చిన్నారులపై, మనుష్యులపై, అశువులపై, గొర్రెలపై, మేకలపై దాడులు చేస్తున్న వీది కుక్కలను కట్టడి చేయడం లేదు. ఇప్పటికైన జిల్లా యంత్రాంగం, సంభందిత అధికారులు పత్యేక చోరవ తీసుకోని ఏలాంటి ప్రాణ నష్టం, అర్థిక నష్టం జరుగక ముందే జగిత్యాల జిల్లాలోని వీది, పిచ్చి కుక్కలను దూర ప్రాంతాలకు తరిమివేయడమా లేదా అకుక్కలను శాస్త్ర చికిత్సలు చేసి వాటి బెడద నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

**టిఆర్‌నగర్‌లో రూం ఏర్పాటు చేస్తున్నాం.. గోపాల క్రిష్ణమూర్తి , జిల్లా పశువైద్య అధికారి**

జిల్లాలో కుక్కల బెడద ఎక్కువ ఉన్న మాట వాస్తవమే వాటిని టిఆర్ నగర్‌లోని రూంకు తరలించి శాస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. ఏఅర్‌వి వ్యాక్సిన్ కుక్కులు కరిచిన వాటికి రెండు డోసులు మాత్రమే వేస్తున్నామని , కోరత ఉన్నదని అన్నారు. పశువైద్య పబ్ సెంటర్లలో ఫ్రీజ్‌ల కోరత ఉన్నదని వచ్చే బడ్జెట్‌లో పెట్టి అయా సెంటర్లలో ఫ్రీజ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.

# బొగ్గు గనుల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం..?

మొదటి పేజి తురువాయి..

దీంతో బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని అందరికీ తెలిసిందే. ఈక్రమంలో జరుగుతున్న బ్లాస్టింగ్ నిర్వహణలో చిన్న నిర్లక్ష్యం జరిగిన భారీ స్థాయిలో ప్రాణా, ఆస్తి, నష్ట జరుగుతుంది. అయితే గత రెండూ సంవత్సరాల క్రితం కూడా బ్లాస్టింగ్ ప్రమాదం జరిగింది. ఇందులో కార్మికులు ప్రాణాలు సైతం కోల్పోయిన ఘటన సింగరేణి వ్యాప్తంగా కదలికలు వచ్చాయి. అప్పటి నుంచి సింగరేణి యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధతో బ్లాస్టింగ్ నిర్వహించాలని నిరంతరం ఆదేశాలు కొనసాగుతున్నాయి. అయితే గమనించాల్సిన విషయం ఏంటంటే సింగరేణి వ్యాప్తం ఉన్న గనుల్లో జరుగుతున్న బ్లాస్టింగ్‌ను పూర్తిస్థాయిలో పర్యవేక్షణ అధికారిగా ఒక జనరల్ మేనేజర్‌ని గతంలోనే నియమించింది. అది కూడా రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా కేంద్రంగా పర్యవేక్షణ జరుగుతుంది. అయితే ఈ పర్యవేక్షణ అధికారి సింగరేణి వ్యాప్తంగా ఉన్న పేలుడు ప్లాంట్లు, బ్లాస్టింగ్ పదార్థాలు సురక్షిత నిర్వాహణ, వాటి వినియోగం వైబ్సైట్ డేటా ఎంట్రీ పేలుడు వినియోగం, రిటర్న్ క్షణంక్షణం పేలుడు పదార్థాల స్థితిలో ఈజనరల్ మేనేజర్ అతి కీలకం. కాగా ఈ జనరల్ మేనేజర్ సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఎస్ఎంఎస్ ప్లాంట్ల, మ్యాగజైన్‌లా పరిశీలన, ఎస్ఎంఈ ట్రక్కుల తనిఖీలు, తదితర వాటిలో ఆర్జీ3 ఏరియా నుంచి బ్లాస్టింగ్ జనరల్ మేనేజర్ కీలకమైన పాత్రను పోషించడమే కాదు ఈయన పనితీరే సింగరేణి వ్యాప్తంగా అతి కీలకమైన పేలుడు పదార్థాలతో బ్లాస్టింగ్ వ్యవహారం. అయితే ఇంత కీలకమైనా పర్యవేక్షణ అధికారిగా కొనసాగిన జీయం ఎల్‌వి సూర్యనారయణ గత మార్చి 3న కొత్తగూడెం కార్యలయంకు బదిలీ అయ్యారు. ఈక్రమంలో అప్పట్టి నుంచి సింగరేణి వ్యాప్తంగా పేలుడు పదార్థాలను ఉపయోగించి నిత్యం నిర్వహించే భారీ స్థాయిలోని బ్లాస్టింగ్ జీయం లేమితోనే జరుగుతున్నాయి. సింగరేణిలోని 18ఓపెన్ కాస్టుల్లో, 24అండర్‌గ్రౌడ్‌ల్లో బొగ్గుగనులో అంటే సింగరేణిలో అతి ముఖ్యమైనా విభాగంలో ఎంత నిర్లక్ష్యమేలా... అయితే ఈ నిర్లక్ష్యంను ఆసరా చేసుకుంటున్నా పలువురు కొందరు నెలవారి ముడుపుల్లో తేలుతున్నట్లు, చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్‌మైన్స్ జారీ చేసిన అన్ని పేలుడు పదార్థాల సర్క్యులర్స్ ఆదేశాల్లో కొన్ని పాటించడం లేదని దీంతో మళ్ళీ ఎప్పుడు సింగరేణి వ్యాప్తంగా పర్యవేక్షణ లోపంతో జరుగుతున్న భారీ స్థాయి బ్లాస్టింగ్ ప్రమాదం జరుగుదోనని కార్మిక లోకం బిక్కుబిక్కుమంటున్నారు. సింగరేణిలో నిత్యం బొగ్గ ఉత్పత్తికి పేలుడు పదార్థాలతో జరుగుతున్న భారీ స్థాయి బ్లాస్టింగ్‌ను నిరంతరంగా, అదే విధంగా తయారీకి వినియోగించే పదార్థాలను క్షుణ్ణంగా పర్యవేక్షించాల్సిన అధికారి పోస్టు 20రోజులపై ఖాళీ ఉండటం వల్ల పేలుడు పదార్థాల సరాఫరాలోపం.? జరుగుతున్న పని తీరులోపం..? బ్లాస్టింగ్‌ను పర్యవేక్షణ అధికారి లేమితో పలులోపాలు జరుగుతున్నాయని కొందరు అధికారుల, కార్మికుల నుంచి వినిపిస్తుంది. అదే విధంగా బ్లాస్టింగ్ క్రమంలో కార్మికుల భద్రతపై, ఏర్పాడుతున్న పర్యావరణ కలుషితంపై, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు నియమ నిబంధనల్లో లోపం జరుగుతుందని దీంతో ఎద్దైన దుర్ఘటన జరిగితే కింది స్థాయి అధికారులపై వేటు వేస్తారని కార్మికుల్లోంచి విమర్శలు గుప్పుమంటున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే బ్లాస్టింగ్ పర్యవేక్షణకు నూతన జీయంను నియమిస్తారో వేచి చూడాలి. దీనిపై డైరెక్టర్ పిపి గోపవరం వెంకటేశ్వరరెడ్డిని వివరణకు సంప్రదించగా ప్రసుత్తం అప్పట్లో ఎక్స్‌ప్లోజీవ్ సమస్యతో ప్రత్యేకంగా జీయంను నియమించడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రసుత్తం ఎక్స్‌ప్లోజీవ్ సమస్య తగ్గిందని, ఈక్రమంలో ప్రసుత్తం కొత్తగూడెంలో ఆయన సిఎంసి పోస్టు భర్తీ అవసరంతో బదిలీ జరిగిందన్నారు అదే విధంగా ప్రసుత్తం అన్ని ఏరియల్లో ఉన్న ఎస్ఎంఎస్,ఎస్ఎంఈ ప్లాంట్ల పర్యవేక్షణ సంబంధిత డీజీయంల పర్యవేక్షణ, అక్కడా ఏరియా జీయంలతో పరిధిలో నడుస్తున్నాయన్నారు. అలాగే ఏప్రిల్ మొదటి వారంలో పూర్తిస్థాయిలో మార్పులు చేర్పులు చేసి జీయంను నియమించడం జరుగుతుందన్నారు.దో.. కార్మిక వర్గం ఆసక్తిగా ఎదురుచూస్తుంది.

# జోరుగా మట్టి దందా

మొదటి పేజి తురువాయి..

ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 301లో గత రెండు నెలల నుంచి రాత్రి వేళల్లో ప్రొక్లైన్‌తో పెద్ద ఎత్తున లారీ, టిప్పర్లతో పెద్దపల్లి జిల్లా కేంద్రానికి అక్రమ మట్టి రవాణా చేస్తున్నట్లు కురుమపల్లి సర్పంచ్ మామిడిపల్లి బాపయ్యా పేర్కొన్నారు. ఈ అక్రమ మట్టి తరలింపుపై పలు మార్లు పెద్దపల్లి తహశీల్దార్, పాలకుర్తి తహశీల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారి, ఖనిజ శాఖ ఎడి, అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, కూత వేటు దూరంలో తహశీల్దార్ కార్యాలయం ఉన్నప్పటికీ ఏ ఒక్క అధికారి స్పందించకపోవడం పట్ల జిల్లాలో పెద్ద ఎత్తున సర్వత్రా విమర్శలకు తావిస్తుంది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మట్టి మాఫియా రోజు రోజుకు పెచ్చు మీరుతోందని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పెద్దపల్లి జిల్లా కేంద్రం కావడంతో గృహ నిర్మాణాలు పెరగడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు ఏర్పాటు చేయడంతో గృహ అవసరాలకు, వెంచర్ల మట్టి రోడ్ల ఏర్పాటుకు పెద్ద ఎత్తున అవసరం ఉండటంతో మట్టి వ్యాపారులు ఇదే అదునుగా భావించి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా సంబంధిత అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు ముట్ట చెప్పడంతో మట్టి వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ నియమ, నిబంధన ప్రకారం మైనింగ్ ఎడి వద్ద నుంచి రాయాల్టీ అనుమతులు పొంది ఉదయం వేళల్లో పనులు కొనసాగించాలని, వాహనాలకు విధిగా వే బిల్లులు ఉండాలని, కానీ మట్టి దొంగలు రాత్రి 9గంటల నుంచి ఉదయం 6గంటల వరకు వందలాది లారీలు, ట్రాక్టర్లతో ఎలాంటి వే బిల్లులు, అనుమతులు పొందకుండా ప్రభుత్వ ఖజానాకు పెద్ద ఎత్తున కోట్ల రూపాయల ఆదాయం కొల్లగొడుతున్నారని సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు సమన్వయంతో మట్టి మాఫియా వ్యక్తులపై చట్టరిత్యా చర్యలు తీసుకొని ప్రొక్లైన్, లారీ, టిప్పర్లు సీజ్ చేయాలని కోరారు.

ఈ విషయంపై వార్త ప్రతినిధి వివరణ కోరగా, మైనింగ్ ఎడి సాయినాథ్ తెలిపిన వివరాల ప్రకారం అనుమతులు పొందినప్పటికీ సాయంత్రం 6గంటల నుంచి ఉదయం 6గంటల వరకు ఎలాంటి మట్టి తరలించడం కానీ, ఇసుక తరలించడం కానీ చేపట్టరాదని పేర్కొన్నారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్న అక్రమార్కులపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఎడి పేర్కొన్నప్పటికీ ఈ అక్రమ దందాకు అడ్డుకట్ట వేయడం లేదు. దీనిపై పలు మార్లు ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ స్పందించడం లేదు. అంతేగాకుండా వార్తలో కథనాలు ప్రచూరించినప్పటికీ ఎవరి నుంచి ఉలుకు పలుకు లేదు. ఈ విషయంలో జిల్లా పాలాధికారి కూడా పట్టించుకోకపోవడంపై పెద్ద ఎత్తున విమర్శలకు తావిస్తోంది. దీంతో ఏఏ శాఖలకు ఎంతెంత వాటా ఉందోనంటూ బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణం... కమనీయం...

పాలకుర్తి, ప్రభాతవార్త.

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు కమనీయంగా జరిగాయి. మండలంలోని బసంతనగర్ కోదండ రామాలయం, పాలకుర్తి హనుమాన్ దేవాలయం, ఈసాలతక్కళ్లపల్లి రామాలయం, కొత్తపల్లి రామాలయం, కన్నాలలోని హనుమాన్ దేవాలయం, కురుమ పల్లె ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారామ చంద్ర స్వామి కల్యాణ వేడుకలను ఘనంగా చేపట్టారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ స్వామివారి కల్యాణ వేడుకలను చేపట్టగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. గత రెండు రోజుల నుంచే గ్రామాల్లో శోభాయాత్రలు నిర్వహించి గురువారం స్వామి వారి కల్యానాన్ని అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో ఉత్సవ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు నిర్వహించారు.



బసంతనగర్‌లో సర్పంచ్ కట్టెకోల వేణుగోపాల్ రావు, పాలకుర్తిలో దుర్గం జగన్, ఈసాలతక్కళ్లపల్లిలో ముక్కెర శ్రీనివాస్, కన్నాలలో మల్క చంద్రకళ ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ వేడుకలను నిర్వహించారు. వందల సంఖ్యలో భక్తులు స్వామివారి కల్యాణ వేడుకలకు హాజరయ్యారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారికి కానుకలు సమర్పించుకున్నారు. అనంతరం ఆయా ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం జరిగింది. కురుమపల్లిలో జరిగిన వేడుకలు అత్యంత వైభవంగా సాగాయి. ఉత్సవ విగ్రహాలు లేకపోవడంతో కుక్కలగుడూర్‌కు చెందిన పోతరాజుల అంబికా, రాధాక్రిష్ణ దంపతులు ఉత్సవ విగ్రహాలను సమకూర్చారు. తిరుపతి నుంచి ప్రత్యేకంగా ఉత్సవ విగ్రహాలను తెప్పించి ఆలయానికి అందజేశారు. లక్ష రూపాయల వ్యయంతో ఆలయానికి ఉత్సవ విగ్రహాలను ఎన్ఆర్ఐ పోతరాజుల అంబికా, రాధాక్రిష్ణ దంపతులు సమకూర్చడం పట్ల గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. దైవ కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే రాధాక్రిష్ణ దంపతులకు గ్రామ ప్రజల పక్షాన ధన్యవాదాలు వ్యక్తం చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# కమనీయం... కడు రమణీయం... రాములోరి కళ్యాణం

**-- జమ్మికుంట మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని ఆలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణం**

జమ్మికుంట / జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

శ్రీరామనవమి సందర్భంగా గురువారం జమ్మికుంట మండల కేంద్రంలోని రామాలయంతో పాటు ఆబాది జమ్మికుంటలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో, మారుతి నగర్‌లోని పంచముఖ హనుమాన్ ఆలయంతో పాటు మండలంలోని వావిలాల రామాలయంలో శ్రీసీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జమ్మికుంట రైల్వే స్టేషన్ ఆవరణలోని రామాలయంలో



జరిగిన కళ్యాణానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ముఖ్య అతిధిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.

**-- రాములోరి కళ్యాణానికి రాజకీయ రంగు....**

శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించాల్సిన రాముల వారి కళ్యాణాన్ని జమ్మికుంట మున్సిపల్ పరిధీలో రైల్వే స్టేషన్‌లో గల రామాలయంలో మధ్యాహ్నం 12.30 నిమిషాలకు అభిజిత్ లగ్న ముహుర్తం నా నిర్వహించాల్సిన కళ్యాణాన్ని సాయంత్రం 3.30 మూడు నిమిషాలకు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు జరగాల్సిన క్రతువును రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం కాలయాపన చేస్తూ మూడు 30 నిమిషాలకు నిర్వహించే విధంగా హుకుం జారీ చేశారని పేరు చెప్పడానికి ఇష్టపడని కొందరు నాయకులు తెలిపారు. దీంతో ఉదయం నుండి అన్నపానీయాలు లేకుండా స్వామివారి కళ్యాణం కోసం వేచి చూసిన భక్తులు ఆలస్యంగా జరగడంతో నిరాశకు లోనై ఇదేమిటి అంటూ ఉసురుమంటూ రాముల వారి దర్శనం చేసుకుని వెనుతిరిగి వెళ్ళిపోయారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కల్యాణం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



శ్రీరామనవమి సందర్భంగా పెద్దపల్లిలోని శాంతినగర్‌లో గల కోదండ రామాలయంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు దాసరి మమతా రెడ్డి ప్రశాంత్ రెడ్డి పాల్గొనగా, వారి చేతుల మీదుగా కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ ముందుగా పట్టణంలోని అన్ని వార్డుల నుంచి వచ్చిన భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని ప్రజలందరూ శ్రీ సీతారాముల దీవెనలతో ప్రజలు సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని ఆ సీతారామచంద్ర మూర్తులను వేడుకున్నారు. కార్యక్రమంలో 2వ డివిజన్ కౌన్సెలర్ పస్తం హనుమంతు, బిఆర్ఎస్ నాయకులు లైసెట్టి బిక్షపతి తదితరులున్నారు. అదేవిధంగా శ్రీసీతారాముల కల్యాణ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఆయన వెంట నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, తాడూరి శ్రీమాన్, దొడ్డుపల్లి జగదీష్ తదితరులున్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ఈటల

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని ఆబాది జమ్మికుంటలో సట్ల సునీల్ తల్లి సట్ల సుశీల ఇటీవల మృతి చెందగా గురువారం మృతురాలి కుటుంబ సభ్యులను హుజురాబాద్ ఎమ్మెల్యే, బిజెపి జాతీయ నేత ఈటల రాజేందర్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతురాలి ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# రాముని కళ్యాణంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ దంపతులు

మంథని - ప్రభాతవార్త



శ్రీరామనవమి సందర్భంగా గురువారం మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్‌లోని సీతా రాముల దేవాలయంలో నిర్వహించిన రాముని కళ్యాణంలో జడ్పీచైర్మన్ పుట్ట మధు, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో అందరు సంతోషంగా ఉండాలని అదేవిధంగా ఈ ప్రాంతం అంతా సుభిక్షంగా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం పట్టణంలోని గోదావరితీరంలోని రామాలయం, హనుమాన్‌దేవాలయంలో జరిగిన రాముని కళ్యాణంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఏగోలపు శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం

## పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ విద్యానగర్,ధరూర్ క్యాంపు రామాలయంలో 6వ వార్డు దేవుని గోవిందుపల్లి దాసాంజనేయస్వామి ఆలయంలో 28వ వార్డు జంజరు దొడ్డి హనుమాన్ ఆలయంలో,14వ వార్డు హనుమాన్‌వాడలో సీతారామ కళ్యాణ మహోత్సవంలో,జగిత్యాల రూరల్ మండల హనుమాజీపేట్ లక్ష్మిపూర్,గొల్లపల్లి గ్రామాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి పెద్ద పీఠ సిఎం కెసిఆర్ వేసారని,జగిత్యాల నియోజకవర్గంలో దాదాపు రూ.4 కోట్ల వరకు వివిధ దేవాలయాలకు నిధులు కేటాయించామని, జగిత్యాల పట్టణంలో 8 రామాలయాలకు మున్సిపల్ నుండి పారిశుద్ధ్య ఇతర పనుల నిమిత్తం రూ.8 లక్షల వరకు కేటాయించడం జరిగిందన్నారు.ధరూర్ క్యాంపు,విద్యానగర్ రామాలయాలకు ఎమ్మెల్సీ కవిత పట్టు వస్త్రాలు అన్నదాన నిమిత్తం రూ.1.50 లక్షలు పంపగా అందజేయడం జరిగింది .యాదాద్రి, కొండగట్టు, వేములవాడ, ధర్మపురి, భద్రాచలం ఆలయాలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక నిధుల కేటాయింపు,సీతారాములను స్ఫూర్తిగా తీసుకొని, పురాణాలను స్ఫూర్తిగా తీసుకొని యువత అనుసరించాలని అన్నారు.ఆధ్యాత్మికత భావన పెంపొందడం ద్వారా మానసిక ప్రశాంతత ఉంటుదన్నారు.ఆయా మండపాలతో సీతారాముల కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేశారు.

# వైభవోపేతంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

**- ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో కల్యాణ వేడుకలు**

**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు, ప్రజలు**

ముత్తారం, ప్రభాతవార్త.



శ్రీరామ నవమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో గురువారం వైభవోపేతంగా జరిగింది. మండలంలోని లక్కారం, ముత్తారం, సీతంపల్లి, ఖమ్మంపల్లి, రంగయ్యపల్లి, సందరెల్లి పురాతన ఆలయాలతోపాటు అడవీ శ్రీరాంపూర్, ఓడేడు తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణ వేడుకలను నిర్వహించారు. సీతారాముల విగ్రహాలను కల్యాణం కోసం చూడచక్కగా అలకరించారు. వేద మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాలు, డప్పుచప్పుల్ల మధ్య సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆయా గ్రామాల నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణ వేడుకలను తిలకించారు. శ్రీ రామనవమి సందర్భంగా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. కల్యాణ వేడుకలతో గ్రామాల్లో సందడి నెలకొంది. ఈ సందర్భంగా కల్యాణం వేడుకల్లో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, బిజెపి రాష్ట్ర నాయకులు, మంథని ఇన్‌ఛార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని, ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు.

**ఆంజనేయ స్వామి తొడుగుకు 5లక్షల విలువజేసే వెండి బహుకరణ...**



మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో గల స్వామివారి విగ్రహ తొడుగు మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు దంపతులు 5లక్షల రూపాయల విలువజేసే వెండిని గురువారం వేదపండితులు సముద్రాల సంతోష్ చార్యులకు గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి కల్యాణ వేడుకల్లో పాల్గొని, ఈ వెండిని ఆంజనేయ స్వామి తొడుగు కోసం అందజేశారు. ఈ సందర్భంగా నాగినేని జగన్మోహన్ రావు దంపతులను శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించారు.

# విద్యార్థులు కష్టపడి చదివి బంగారుబాటలో నడవాలి

కోరుట్ల, ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి బంగారుబాటలో నడవాలని మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, మండల విద్యాధికారి గంగుల నరేశం అన్నారు. పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ హైస్కూల్‌లో 10వ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తులో మంచి నడవాడలంటే టివిలు, మొబైల్స్‌కు దూరంగా ఉండాలన్నారు. శిశుమందిర్‌లో చదువుతో పాటూ సంస్కారం కూడా పిల్లలు నేర్చుకుంటారని, ఆ సంస్కారమే భవిష్యత్తు బాగుంటుందన్నారు. 9, 10వ తరగతి విద్యార్థులు ఆచార్యులను సన్మానించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ శిశుమందిర్ సమితి అధ్యక్షుడు డాక్టర్ వేముల ప్రభాకర్, కార్యదర్శి చెట్‌పల్లి శంకర్, సహ కార్యదర్శి వద్లకొండ గంగాధర్, భీమనాతి రాజగంగారం, ముదిగొండ రాజేశం, పిస్క రమేష్, ప్రభంధకారిణి ఉపాధ్యక్షులు ఎల్లిమిల్ల



మనోజ్, సహ కార్యదర్శి కొత్త సందీప్, కరస్పాండెంట్, కోశాధికారి నీలి శ్రీనివాస్, సభ్యులు అందె శివప్రసాద్, కొండబత్తిని అమర్‌నాథ్, పాలెపు సాయిదివ్య, పూర్వ ప్రధానాచార్యులు బండారి కమలాకర్‌రావు, బెజ్జారపు వేణుగోపాల్, ప్రధానాచార్య కలకుంట్ల నితిన్‌కుమార్, ఆచార్య బృందం, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

### కనుల పండువగా శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీరామాలయం, శ్రీసాయిబాబా ఆలయం, శ్రీవేంకటేశ్వర ఆలయాల్లో శ్రీరామనవమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో శ్రీసీతారాముల మూలవిరాట్లుకు, ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. కాగా ఆలయాల్లో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరామచంద్రున్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ఆలయాల నిర్వాహకులు, ఆయా ఆలయాల అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# భార్యను గొంతు కోసి చంపిన భర్త

వెల్గటూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలో గురువారం భార్యను గొంతుకోసి హత్య చేశాడు ఓ ప్రబుద్ధుడు. భార్యపై అనుమానం పెంచుకొని ఈ దారుణానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ముత్తునూర్ గ్రామానికి చెందిన కండ్లె దేవయ్య-ఎల్లమ్మ దంపతుల కూతురు రాజేశ్వరిని స్తంభంపల్లి గ్రామానికి చెందిన బొల్లం జగదీష్‌కు ఇచ్చి 2016లో వివాహం చేశారు. కొన్నేళ్ల పాటు వీరి సంసారం సజావుగా సాగింది. భర్త జగదీశ్వర్ గత కొంతకాలంగా పనిలేక మద్యానికి బానిస కావడంతో కుటుంబంలో కలతలు మొదలయ్యాయి. భర్త రాజేశ్వరిని అనుమానిస్తూ తరచు గొడవపడే వాడు. దీనికి తోడు తల్లిదండ్రులు బొల్లం రాజయ్య, శాంతమ్మ, తమ్ముడు హిమాలయ సపోర్ట్ చేసేవారు. మృతురాలి తల్లిదండ్రులు గొడవలు వద్దని ఎంత నచ్చచెప్పిన జగదీష్



మారలేదు. బుధవారం రాత్రి వంట నూనె విషయంలో ఇద్దరు గొడవ పడ్డారు. అనంతరం నిద్రపోతున్న రాజేశ్వరిని భర్త జగదీశ్వర్ తెల్లవారు జామున 3 గంటల సమయంలో ఈలపీటతో గొంతు కోసి దారుణంగా హత్య చేసినట్లు తెలిపారు. మృతురాలి అన్న కండ్లె సమేల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టు మర్టంకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సిఐ బిళ్ల కోటేశ్వర్, ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. మృత రాలికి ఇద్దరు పిల్లలు డేవిడ్‌రాజ్(5) ,రియన్స్(3) ఉన్నారు. రాజేశ్వరి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఛలో ఢిల్లీని విజయవంతం చేయండి

కోరుట్ల, ప్రభాతవార్త



బీసీ హక్కుల సాధనకై ఏప్రిల్ 4,5వ తేదీల్లో జంతర్‌మంతర్ వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు. గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరికి నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘ జాతీయ కార్యదర్శి ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు చట్ట సభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని, బీసీ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ప్రధాన డిమాండ్లతో తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్, బీసీ యువజన సంఘ నాయకులు తొగిటి లక్ష్మణ్, ఇందూరి నరేష్, వెగ్యారపు అనీల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్-రాధిక దంపతులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ రామాలయంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీతారాముల కళ్యాణ మహోత్సవానికి పంపిన పట్టు వస్త్రాలు, అన్నదాన కార్యక్రమానికి రూ.50 వేలను స్వామి వారికి సమర్పించి, సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ధరూర్ క్యాంప్ శ్రీ కోదండ రామాలయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీతారాముల కళ్యాణ మహోత్సవానికి పంపిన పట్టు వస్త్రాలు, అన్నదాన కార్యక్రమానికి రూ.100116/- స్వామి వారికి సమర్పించి, సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే దంపతులు డా.సంజయ్ కుమార్ రాధిక. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు చుక్క నవీన్, వొద్ది



శ్రీలతరామ్మోహన్‌రావు, ఆలయ చైర్మన్లు కాషెట్టి తిరుపతి, బ్రహ్మండ బేరి నరేష్ దంపతులు, కమిషనర్ డా.నరేష్, డిఈ రాజేశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కౌన్సిలర్లు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో గురువారం రోజున స్థానిక హనుమాన్ దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలో వివిధ గ్రామాల్లో కూడా స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో స్థానిక సర్పంచ్ మూల సుమలత,



సర్పంచ్ గాద తిరుపతి, మంత్రి కొప్పుల ఈశ్వర్, సతీమణి స్నేహలత, ఎంపిపి బాదినేని రాజమణి, జెడ్పిటిసి బాధనేని రాజేందర్, మండల కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రెహమాన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాలిపెల్లి మహేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాష్, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, ఉప సర్పంచులు ఆయా గ్రామాల్లో పాల్గొన్నారు.

## హనుమాన్ వాడలో ఘనంగా సీతారాముల కళ్యాణం

### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

జగిత్యాల,ప్రభాతవార్త :

శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం హనుమాన్ వాడలో జరిగిన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంకు గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక



సంఖ్యలో వచ్చి సీతారాముల కళ్యాణమహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి బిజెపి నాయకులు ముదుగంటి రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. వీరికి దేవస్థాన కమిటీ అధ్యక్షుడు బండారి రాజారెడ్డి, ఉపాధ్యాక్షుడు బూసి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి బూసి అర్జున్, కోశాధికారి జున్ను నాగరాజు, సభ్యులు వందా రాధకిషన్, చిగురు రాజేందర్, అది రవి, తిరందాస్ శంకర్, అయ్యోరి సుధాకర్, చుక్క ప్రకాష్ తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండారి రాజిరెడ్డి, ఉపాధ్యాక్షులు భూసి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి బూసి అర్జున్ కోశాధికారి జున్ను నాగరాజు, కార్యవర్గ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## టాటా గ్లూకోప్లస్ ఎనర్జీ డ్రింక్ పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త





శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చిన భక్తులకు వేసవి దృష్ట్యా టాటా బేవరేజ్ కంపెనీ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా టాటా ఎనర్జీ డ్రింక్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా టాటా రీజినల్ సేల్స్ మేనేజర్ సాగర్‌రెడ్డి మాట్లాడుతూ వేసవి దృష్ట్యా కంపెనీ ఆధ్వర్యంలో భక్తులకు అలసట రాకుండా ఈ డ్రింక్ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టెరిటరీ సేల్స్ ఆఫీసర్ యుగంధర్, పాత్రికేయులు గంగుల రాంగోపాల్, శికారి రామకృష్ణ, జిల్లా శ్రీనివాస్, కటుకం గణేష్, భక్తులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# సీనియర్ జర్నలిస్ట్‌కు బిజెపి రాష్ట్ర నాయకురాలి పరామర్శ

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, అఖిల భారత యాదవ మహాసభ నియోజకవర్గ అధ్యక్షుడు లక్కం మల్లేష్‌యాదవ్ తండ్రి గంగారాజం ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందగా గురువారం మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో వారి కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర నాయకురాలు తుల ఉమ పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆమె వెంట బిజెపి నాయకులు, తదితరులున్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

ఎలిగేడు,ప్రభాతవార్త :



శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఎలిగేడు మండల కేంద్రంలోని కోదండ రామాలయం రాములపల్లి గ్రామంలోని శ్రీనాగలింగేశ్వర స్వామి దేవాలయం ధూలికట్ట గ్రామంలోని శివాలయం సుల్తాన్‌పూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం లాలపల్లె గ్రామంలోని శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి లకు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. పురస్కరించుకొని భక్తులు ప్రొద్దున్నే స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి దేవాలయాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాములపల్లెలోని శ్రీ నాగలింగేశ్వరస్వామి దేవాలయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక,ధూలికట్ట సర్పంచి గొల్లె కావేరి భూమేష్,సర్పంచి బూర్ల సింధుజ,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు,సుల్తాన్‌పూర్,లాలపల్లె దేవాలయాల్లో నిర్వహించి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. వీరి వెంట వారి అనుచరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారామచంద్ర స్వామికి మొక్కుల్ని చెల్లించుకున్నారు. శ్రీరామనవమి సందర్భంగా ఆలయాలను రంగురంగుల దీపాలతో అలంకరించారు. అనంతరం అన్ని దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

## విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేసి వీడ్కోలు

# సమావేశం ఏర్పాటు చేయడంపై తల్లిదండ్రులు ఆగ్రహం

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమా వేశం నిర్వహించడానికి తొమ్మిదో తరగతి విద్యార్థులు నుండి బలవంతంగా డబ్బులు వసూలు చేసి వీడ్కోలు వేడుకలు నిర్వహించడం పై పిల్లల తల్లిదండ్రులు ఆగ్రం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివించే స్తోమత లేక ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తే పిల్లల నుండి డబ్బులు వసూలు చేసి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం వివాదాస్పదమవుతుంది.ఈ విషయమై ఎంఈవో ను వివరణ కోరగా సెల్ అందుబాటులో లేదని చెబుతుంది.

# టిఎస్‌పిఎస్సి పరీక్ష పత్రాల లీకేజిలో కెటిఆర్ హస్తం ఉంది

**-కుటుంబ ప్రమేయం ఉందనే కెసిఆర్ మాట్లాడటం లేదు**

**-సిబిఐ, ఈడి విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ బిఎస్పి ధర్నా**

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :

టిఎస్‌పిఎస్సి పరీక్ష పత్రాల లీకేజిలో కెటిఆర్ హస్తం ఉంది కాబటే ప్రశ్నాపత్రాల లీకేజిలో సిఎం కెసిఆర్ ఏం మాట్లాడటం లేదని ఇటి ట సంఘటనపై సిబిఐ, ఈడి విచారణ జరపాలని కమీషన్ సభ్యులపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ మేరకు బిఎస్పి శ్రేణులు మాట్లాడుతూ ఇట్టి



ఘటనపై పోలీసులు చేసే విచారణపై హోంశాఖ మంత్రి ఎందుకు మౌనం పాటిస్తున్నారాని, ఎందుకు మీడియా సమావేశం పెట్టడం లేదని ప్రశ్నించారు. రాజకీయ నాయకులవి, వంద మార్కులు దాటిన వారి ఫోన్ కాల్ డేటా తీసి పరిశీలించాలన్నారు. ఏ విషయంపైనైన 3గంటలు ప్రెస్ మీట్ పెట్టే సిఎం కెసిఆర్ ప్రశ్నా పత్రాల లీకెజి ఘటనపై ఎందుకు ప్రెస్ మీట్ పెట్టడం లేదో సమాధానం రాష్ట్ర ప్రజలకు సిఎం కెసిఆర్ సమాధానం తెలపాలని ప్రశ్నించారు.ప్రశ్నిస్తే జర్నలిస్టులపై దాడులు చేసి ఆరెస్ట్ చేయిస్తున్నారాని ఇట్టి ఘటనపై నిరుద్యోగుల పక్షాన బిఎస్పి ఆధ్వర్యంలో న్యాయ పోరాటం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి మండల అధ్యక్షుడు బొబ్బిలి కిషోర్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పెంట ప్రవీణ్, మండల కోశాధికారి పాలెపు అనిల్, నాయకులు గుజ్జరి ప్రకాష్, గోపి, గంగాధర్, వెంకటేష్, విజయ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన సీతారామ కళ్యాణం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో సీతారామ కళ్యాణం అంగరంగ వైభవం జరిపించారు. మండలంలోని ప్రధాన ఆలయాన్నీ సుందరంగా ముస్తాబై పూజలు, సీతారామ కళ్యాణం కోసం సిద్ధం చేసి ,సీతారాముల కళ్యాణం తిలకిస్తున్న ప్రజలు భక్తులు ప్రజా ప్రతినిధులు,ఉదయం నుంచి భక్తుల ఆలయాలకు తరలివచ్చి కళ్యాణి తిలకిం చారు. సీతారామా కళ్యాణం కోసం దేవత విగ్రహాలకు నూతన పట్టు వస్త్రాలు అలంకరించి,ముత్యాల తలంబ్రాలు కళ్యాణ మహోత్సవాలను వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యుల నిర్వహణలో సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని గంగారం ఎంపీటీసీ కదరు మానస సతీష్,గంగారం గ్రామపంచాయతీ ఉషన్నపల్లి గ్రామంలో ఉన్న శ్రీ ఆభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న సీతారామ కళ్యాణ మహోత్సవంలో మాజీ ఐడిసి చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి వాసంతి దంపతులు పాల్గొని శ్రీరాముని కృపకు పాత్రుల య్యారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే కాల్వశ్రీ రాంపూర్ మండల కేంద్రంలోని రామాలయ ఆలయాల్లో కళ్యాణ ఘడియలు సమీపించడంతో జగదానంద కారకుడైన రాములు పెళ్లి కొడుకు అయ్యాడు. కళ్యాణమూర్తులలో అలంకరణ చేసి అనంతరం ఉరేగింపుగా మండపాలకు ఉత్సవ మూర్తులను తీసుకువచ్చి,ప్రత్యేక పూజల అనంతరం నృత్య ప్రదర్శనతో ఉత్సవ తలపించేలా గురువారం రోజున సీతారామ కళ్యాణ మహోత్సవాలను సీతారాముల కళ్యాణన్నీ రామాలయంలోని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణం జరిపి ంచారు. అలాగే పెగడపల్లి, కునారం, కిష్టంపేట, మీర్జాంపేట, తారుపల్లి, రాయపేట,జాపర్ ఖన్‌పేట, మంగపేట, మల్యాల, ఎదులాపూర్ గ్రామాల్లో మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ కళ్యాణోత్సవ పాల్గొని ఆ దేవత మూర్తుల ఆశీర్వాదం తీసుకున్నారు. వారు



మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండి, ఆయురారోగ్యాలతో కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు ఆలయ కమిటీ నిర్వహణ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛాలతో సీతారామ కళ్యాణన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాలలో ఎంపీపీ నూనెటి సంపతియాదవ్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,గ్రామాల సర్పంచులు డొంకెన మొగిలి,ఆరెల్లి సుజాత రమేష్‌గౌడ్, శ్రీదేవి రాజు, తిరుపతిరెడ్డి, ఎంపీటీసీలు,ఆలయ కమిటీ సభ్యులు కార్యనిర్వాకులు,గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల

# కళ్యాణ మహోత్సవం

తంగళపల్లి, ప్రభాతవార్త :





తంగళపల్లి మండలంలోని పద్మనగర్ గ్రామ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. సీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా కళ్యాణ మండపానికి స్వాములు, భక్తులు తీసుకువచ్చి స్వామివారికి పట్టువస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. అనంతరం వేదపండితులచే శ్రీసీతారాముల కళ్యాణం జరిపించారు. ఈ మహోత్సవంలో ఎంపీపీ పడగల మానస పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకొని కళ్యాణాన్ని తిలకించారు. అలాగే ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ శ్రీసీతారాముల ఆశీస్సులతో మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముడారి పోచయ్య, బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు మోర నిర్మల, సీతారామాంజనేయ ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడు గ్రామాల్లో సీతారాముల కళ్యాణం

**- భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం...**

**- భక్తులకు అన్నదానం**

చందుర్తి, ప్రభాతవార్త

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలంలో జోగాపూర్, మర్రిగడ్డ, మూడపల్లి, చందుర్తి, మల్యాల, లింగంపేట, కట్టలింగంపేట తదితర గ్రామాల్లో సీతారాముల స్వామి కళ్యాణాన్ని గురువారం కన్నుల పండువగా వైభవంగా నిర్వహించారు. జోగాపూర్ గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం, మర్రిగడ్డలో హనుమాన్ ఆలయం, చందుర్తిలో మహాలక్ష్మి ఆలయం, హనుమాన్ ఆలయం, మల్యాలలో సీతారాముల ఆలయం, లింగంపేట, కట్టలింగంపేట గ్రామాల్లో సీతారామచంద్రస్వామి ఆలయాల్లో కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలకు గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. హనుమాన్ దీక్షాపరులు భజన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ వేడుకల్లో జడ్పిటిసి నాగం కుమార్, జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమ, సర్పంచులు మ్యాకల పర్శరాములు, నేతికుంట జలపతి, లక్ష్మీనారాయణ, ఏనుగుల జమున శ్రీనివాస్, దప్పుల లక్ష్మి, మూడపల్లి సర్పంచ్ చిలుక అంజిబాబు, ఎంపిటిసిలు మ్యాకల గణేష్, దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి, రమేష్‌రావు, వైస్ ఎంపీపీ అబ్రహం, సింగిల్విండో చైర్మన్‌లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్‌రావు, నాయకులు అల్లాడి రమేష్, ఎర్రం మహేష్, తిరుపతి, దప్పుల అశోక , నాగం రాజమల్లయ్య, గంట మల్లేశం, పులి సత్యం, చిలుక పెంటయ్యతో పాటు భక్తులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## రమణీయం కమనీయం రాములోరి కళ్యాణం

*కొడిమ్యాల, ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో రామాలయంలోని కళ్యాణంలో సీతారాముల కళ్యాణం రమణీయంగా జరిగింది. పెద్దఎత్తున ఈ కళ్యాణాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు. స్వామి వారికి కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమతనరసింహస్వామి పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

*వెల్గటూర్, ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామంలో శ్రీరామనవమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎంపిటిసి మాచర్ల వజ్ర రాజేంధర్ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ మాల ధారణ స్వాములు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిపాలనలో అభినవ శ్రీరాముడు సిఎం కెసిఆర్

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



పరిపాలనలో అభినవ శ్రీరాముడు సిఎం కెసిఆర్ అని రామగుండం ఎమ్మెల్యే చందర్ అన్నారు. గురువారం స్థానిక కోదండ రామాలయంలో శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ స్వామివారికి పట్టు వస్త్రాలను కానుకగా అందజేసి, కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా బస్టాండ్ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, జిఎం కాలనీ జనగామ శ్రీ రామాలయం, హనుమాన్ దేవాలయం, ద్వారకా నగర్ హనుమాన్ దేవాలయం, కాకతీయ నగర్ హనుమాన్ దేవాలయంలో జరిగిన కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రామగుండం ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించేలా దీవించాలని ఈ సందర్భంగా ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, టిబిజికెఎస్ యూనియన్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, కార్పొరేటర్లు అడ్డాల గట్టయ్య, బొడ్డు రజిత రవీందర్, అడ్డాల స్వరూప రామస్వామి, దాతు శ్రీనివాస్, కొమ్ము వేణుగోపాల్, బాలరాజ్‌కుమార్, జనగామ కవిత సరోజిని, ఉత్సవ కమిటీ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్, డైరెక్టర్లు బాలసాని స్వామి గౌడ్, నూతి తిరుపతి, జక్కుల తిరుపతి, బక్కి రాజకుమారి, కిషన్, ముక్కెర రాజేశం, ముదుతనపల్లి సారయ్య తదితరులున్నారు.

# కమనీయం రమణీయం సీతారాముల కళ్యాణం

## రామనామ స్మరణతో మారు మోగిన ఆలయాలు

## భక్తుల కోలాహలం మధ్య రాములోరి పెళ్లి వేడుకలు

## చిన్నగట్టు ఆలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :*

అంతా రామమయం జగమంతా రామమయం అన్న చందంగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రముఖ ఆలయాల్లో శ్రీరామనవమి వేడుకలను భక్తి, శ్రద్దలతో జరుపుకున్నారు. జగిత్యాల సమీపంలోని చిన్నగట్టు ఆంజనేయ స్వామి ఆలయం, జిల్లాలోని జగిత్యాల విద్యానగర్, ధరూర్ క్యాంప్, మార్కాండేయ ఆలయం, హనుమాన్ మండలి ఆంజనేయ స్వామి దేవాలయం, బ్రాహ్మణ వాడలోని రామాలయం తదితర ఆలయాల్లో శ్రీరామ నవమి సందర్భంగా సీతా రాముల కళ్యాణం వైభవంగా జరిగింది. జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్, లక్ష్మీపూర్ క్రాస్ రోడ్డు వద్ద చిన్నగట్టుపై వెలిసిన ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతా రాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్ల అంజన్న-లత ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ దీక్షాపరులు, వేలాదిమంది భక్తుల కోలాహలం మధ్య సీతారాముల



కళ్యాణాన్ని వేద పండితులు నంబీ విజయసారథి ప్రవేక్షణలో అర్చకులు శరత్‌లు శాస్త్రోక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం చిన్నగట్టు ఆంజనేయస్వామి ఆలయం నుండి అమ్మవారు, స్వామి వారల ఉత్సవమూర్థులను డప్పు చప్పుళ్ళ, మేళా తాళాల మధ్య భక్తులు పల్లకిలో ఊరేగింపుగా అందంగా అలంకరించిన వేదికపై తీసుకొచ్చారు. భక్తుల జయజయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. చిన్నగట్టు ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ పక్షాన తలంబ్రాలు, స్వామి, సీతమ్మకు పట్టు వస్త్రాలు, పుస్తె, మట్టెలు చిట్ల అంజన్న- లత దంపతులు సమర్పించారు. వేద పండితులు సుమారు రెండు గంటల పాటు రాము లోరి పెళ్లి తంతును జరిపించారు. భక్తుల రామనామ స్మరణతో చిన్నగట్టు ప్రాంతం మారుమోగ్రింది. వేసవికాలం దృష్ట్యా గుట్టపైన భక్తుల కోసం చలువ పందిల్లు వేయడంతో పాటు తాగునీటి వసతిని కల్పించారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై రాములోరి కళ్యాణాన్ని తిలకించారు. రాత్రి స్వామి వారి శోభయాత్రను అంజన్న దీక్షా స్వాములు, భక్తులు వైభవంగా నిర్వహించారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి చిన్నగట్టు ఆలయంలో ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా అర్చకులు గోత్రనామాధులతో అర్చన చేసి ఆశీర్వదించగా జీవన్‌రెడ్డిని ఆలయ కమిటీ సన్మానించారు. కళ్యాణానికి హాజరైన భక్తులు ఆంజనేయస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. భక్తులకు భోజన వసతి కల్పించారు. ఈ వేడుకల్లో స్థానిక సర్పంచ్, కౌన్సిలర్లు కూసరి అనిల్, చుక్క నవీన్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి, బండారి నరేంధర్, బతికెపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, కొత్త మోహన్, జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, కొప్పెర వెంకట్‌రెడ్డి, మామిడి రాజిరెడ్డి, చిట్ల శంకర్, మాజీ కౌన్సిలర్లు అల్లాల సరిత, పిప్పరి అనిత, టి.రోహిత‌రెడ్డి, డాక్టర్ గురువారెడ్డి, డా.మల్లారెడ్డి, చిట్ల రవీంధర్, పిట్ట లింగారెడ్డి, మునీంధర్‌రెడ్డి, వుప్పాల అశోక్, పరీక్షిత్‌రెడ్డి, నారాయణరెడ్డి, లింబాద్రి, కొక్కు గంగాధర్, జంగిలి చంద్రమౌళి, చిట్ల శ్రీనివాస్, వేముల కేశవ రెడ్డి, దేవేంధర్‌రెడ్డి, చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

### ఘనంగా సీతారాముల కళ్యాణం

*ధర్మపురి, ప్రభాతవార్త :*



ధర్మపురి మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను భక్తులు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ధర్మపురి క్షేత్రంతో పాటు పలు గ్రామాల్లోని రామాలయాల్లో స్వామివారల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి శేషప్ప కళావేదికపై సీతారాముల కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే ధర్మపురి గోదావరి ఒడ్డున గల సీతారామాంజనేయస్వామి ఆలయం, ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్‌లో గల రామాలయం, రాజారాం, జైన, దొంతాపూర్ గ్రామాల్లోని రామాలయాల్లో పూజలు నిర్వహించిన అనంతరం సీతారాముల కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిమ్మాపూర్‌లో సీతారాముల కళ్యాణ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీసమేతంగా తిమ్మాపూర్ గ్రామంలో గల రామాలయాన్ని దర్శించుకుని కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళ్యాణోత్సవ కార్యక్రమ అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. పలు గ్రామాల్లో హనుమాన్ భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఐసిసి మాజీ డైరెక్టర్ జువ్వాడి నర్సింగారావు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సీతారామచంద్రుల కళ్యాణం

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామ సర్పంచ్ జక్కుల రవీందర్, బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, వేల్పుల రాజు, బియ్యాల కొండల్‌రావు, శ్రీకాంత్ యాదవ్, మహేష్, దేవరాజు, మహేష్, అనిల్, స్వామి, ప్రశాంత్, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి కల్యాణంలో పాల్గొన్న మక్కాన్‌సింగ్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



శ్రీరామనవమి సందర్భంగా రామగుండం నియోజక వర్గంలోని పలు దేవాలయాల్లో గురువారం జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగామొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను శాలువాలతో సన్మానించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



శ్రీరామనవమి సందర్భంగా గోదావరిఖనిలోని కోదండ రామాలయం, కాకతీయనగర్, ఎల్కలపల్లి గ్రామాల్లోని ఆలయాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకల్లో 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణాన్ని తిలకించి మొక్కులను చెల్లించుకున్నారు. రామగుండం ప్రజలను చల్లంగా చూడాలని ఈ సందర్భంగా వారు వేడుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పాతపల్లి లక్ష్మి మల్లయ్యను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో వారు పాల్గొని భక్తులకు వడ్డించారు.

# కన్నుల పండువగా శ్రీరాములోరి కల్యాణమహోత్సవం

**-భక్తజనసంద్రమైనా రాముల గుట్ట**

**-40 వేల భక్తులు హాజరు**

**-భక్తులకు అన్నదానం**

**-శ్రీరామనామస్మరణలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**

కోనరావు పేట,ప్రభాతవార్త





రాములోరి గుట్ట జనసంద్రోహంగా మారింది. భక్తుల రామనామస్మరణలతో,వేదాపండితుల మంత్రోచ్ఛరణాలు,మంగళవాయిద్యాల మధ్య శ్రీరాములోరి కల్యాణమహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. గురువారం తెలంగాణ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అనుబంధ దేవాలయమైనా మామిడిపల్లి శ్రీ సీతారామస్వామి కల్యాణంను శ్రీశోభకృత్ నామ సంవత్సర లగ్నమున కల్యాణ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. రాములవారు అమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేసే అపూర్వ ఘట్టాన్ని అర్చకులు కన్నుల పండువగా జరిపించారు. ముందుగా ప్రభుత్వం తరుపున జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ దంపతులు, తహసీల్దార్ నరేందర్ దంపతులు స్వామివారి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ఉదయం 8 గంటలు ఎదుర్కోళ్ల ఘట్టాన్ని వైభవంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సీతమ్మ వైపు, ఆలయ అర్చకులు రామయ్య వైపు ఉండి కల్యాణ కట్నాకానుకలను మాట్లాడారు. ఆ తర్వాత శ్రీసీతా రామస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ప్రధాన ఆలయం చుట్టూ ప్రదిక్షిణ చేయించి,ధ్వజస్తంభం వద్దకు తోడ్కోని వచ్చారు. తర్వాత పల్లకిలో భక్తుల భజన సంకీర్తనలు, భాజాభజంత్రీలు, మేళాతాళాల మధ్య పచ్చని ఆకులతో, రంగు రంగుల పూలతో ప్రత్యేకంగా అలంకిరించిన కల్యాణ మంటపానికి చేర్చారు. వేములవాడ పండింతుల వేదాఘూష, భక్తుల జేజేల మధ్య ఆదివారం ఆదివారం ఉదయం మొదలైనా కల్యాణం రెండు గంటల పాటు తంతూ సాగింది. యాజ్ఞచారులు మరిగంటి రామగోపాల చార్యులు వివాహతంతును నిర్వహించారు. కన్యాదాతగా తిరునహరి శ్రీదేవి దంపతులు వ్యవహరించగా, ఉదయం 12.32 గంటలకు కర్కాటక లగ్నములో స్వామివారికి జిలకర్ర బెల్లం పెట్టించి మంగళ్యాధారణ చేసి కల్యాణ క్రతువు నిర్వహించారు. జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణతో పాటు అప్పటికే భక్తులు రాములగుట్టకు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారి వివాహ వేడుకను కనులారా విక్షించి తరించారు. ఈ యేడాది వివిధ గ్రామాల నుంచి 40 వేలకు పైగా భక్తులు తరలివచ్చారు. దీంతోభక్తులు వెంట తెచ్చుకున్నా ఒడిబియ్యం, కట్నా కానులను స్వామివారికి సమర్పించారు. అంతేకాకుండా ఆలయ సూపరింటెండెంట్ శ్రీరాములు,ఇంచార్జీ నరేందర్, జూనియర్ అసిస్టేంట్లు కమలాకర్,దేవయ్యలు, స్థానిక ప్రజాప్రతినిధులు, శ్రీరామంజనేయ సేవా సమితి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

### కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

శ్రీ సీతారామస్వామి వారి కల్యాణం మహోత్సవంలో వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని, అందులో భాగంగా మామిడిపల్లి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

### ఆలయంలో ప్రముఖల పూజలు..

శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ,ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, తహసీల్దార్ జక్కని నరేందర్,ఆలయ సూపరింటెండెంట్ సిరిగిరి శ్రీరాములు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాములవారి కల్యాణం వీక్షించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్,కృష్ణ, లక్ష్మన్‌లు ప్రత్యేకపూజలు నిర్వహించి, ప్రసాదాలను అందజేసి,శాలువాలతో ఘనంగా సన్మానించారు.

### పలు గ్రామల్లో కల్యాణమహోత్సవ వేడుకలు

మండలంలోని పలు గ్రామాల్లో శ్రీ సీతారామస్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. నాగారం గ్రామంలోని గుట్ట పైనా ఉన్న శ్రీ కొదండరామస్వామి ఆలయంలో కల్యాణం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మర్తన్‌పేట, ధర్మారం, కోనరావుపేట,కనగర్తి నిమ్మపల్లి,వట్టిమల్ల గ్రామాల్లో స్వామి వార్ల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఇక్కడ స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## వికేంద్రీకరణతో సుపరిపాలన సాధ్యం

**-వేములవాడ ఎమ్మెల్యే డాక్టర్ రమేష్‌బాబు**

**-మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం**

కోనరావు పేట.ప్రభాతవార్త




వికేంద్రీకరణతోనే సుపరిపాలన సాధ్యంతో పాటు అన్ని విధాలుగా గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. గురువారం కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించిన మోడల్ గ్రామ పంచాయతీ, మోడల్ అంగన్‌వాడీ కేంద్రం రూ.5 లక్షలు, అదేవిధంగా నిమ్మపల్లిలో దళిత బంధు యూనిట్, రైతు వేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినాక సీఎం కేసీఆర్ తీసుకున్న తొలి నిర్ణయం వికేంద్రీకరణ అన్నారు. దీనితో ప్రజలకు మరింత దగ్గరకు పరిపాలనతో పాటు పారదర్శక, అభివృద్ధి అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. నియోజకవర్గంలో కొత్తగా మూడు మండలాలు, 16 గ్రామ పంచాయతీ వచ్చయని, నూతనంగా రెవెన్యూ డివిజన్ ఏర్పడిందన్నారు. మల్కపేట రిజర్వాయర్ ద్వారా నిమ్మపల్లి ప్రాజెక్ట్ స్థిరికరణ ద్వారా కోనరావుపేట మండలం మరో కోనసీమగా తయారు అవుతుందన్నారు. మూలవాగు పై 12 చెక్ డ్యాంల నిర్మాణం ద్వారా మూలవాగు జీవనది కానున్నదని అన్నారు. సాగు నీటికి ఇన్ని కార్యక్రమాలు చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ధన్యావాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ, ఎంపీపీ చంద్రయ్యగౌడ్,సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సర్పంచ్‌ల ఫొరం కన్వీనర్ గోపు పర్శరాములు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీరాముని ఆశీస్సులతో బిఆర్ఎస్ పార్టీ జాతీయస్థాయిలో ఎదగాలి

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి**

మంథని రూరల్ - ప్రభాతవార్త



శ్రీరాముని ఆశీస్సులతో బిఆర్ఎస్ పార్టీ జాతీయపార్టీగా దేశ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదగి కెసిఆర్ జాతీయ నాయకునిగా మంచి గుర్తింపు రావాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. గురువారం శ్రీరామనవమి సందర్భంగా మంథని మండలంలోని మైదుపల్లి గ్రామంలోని సీతారాముల దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణంలో ఆయన గ్రామ సర్పంచ్ పావని రమేశ్ ఆహ్వానం మేరకు పాల్గొని శ్రీరాముని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో మంథని నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆయ అన్నారు. అదేవిదంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో దేశంలో అధికారంలో ఉండేవిధంగా చూడాలని ఆయన అన్నారు. రాముని కళ్యాణంలో ఆయన దేవాలయానికి రూ.5వేలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా సీతారాముల కళ్యాణం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలో సీతారముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.గురువారం శ్రీరామ నవమి సందర్భంగా విద్యానగర్,సాయిబాబా,నేహ్రునగర్, పద్మనగర్,బివైనగర్, రామాలయం, వైశ్యభవన్, సుభాష్ నగర్, విశ్వనాథ స్వామి,గాంధినగర్, వెంకంపేట,మార్కండేయ దేవాలయం, అలయాలలో సీతారామల కళ్యాణం వేడుకలను ఘనంగా నిర్వహించారు.అలయలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.విద్యానగర్ అలయంలో సాయిబాబ దేవాలయం,నేహ్రునగర్ అలయాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ సీతారామల కళ్యాణంలో హజరయ్యారు. భక్తులు అలయాలలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేహ్రునగర్ హనుమాన్ దేవాలయం అధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవంలో మున్సిపల్ చైర్‌పర్సన్ హజరయ్యరు.

## సిఐటియు జిల్లా అధ్యక్షుడుగా కనకయ్య

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :




సిఐటియు జిల్లా అధ్యక్షుడిగా భోగ కనకయ్యను అదివారం ఎనుకున్నారు.సిఐటియు కార్యాలయంలో భోగ కనకయ్యను అధ్యక్షుడిగా ఎనుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కరానికి పోరాటలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎగమాంటి ఎల్లరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బ్రెడ్‌రూంలను పరిశీలించిన సిపిఎం నాయకులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూంలను సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ పరిశీలించారు.సిరిసిల్ల 184 మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను గ్రామ పద్దతుల ఎంపిక చేయడం జరిగిందన్నారు. కాని 1200 డబుల్ బ్రెడ్‌రూం అందించారని అన్నారు.మిగత 600 మందికి డబులన బ్రెడ్ రూం పెద్దూరు నిర్మిస్తున్న వాటిలో మౌళిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు కాంట్రాక్ట్‌లకు సూచించిన బెఖాతరు చేయడం జరుగుతుందని అరోపించారు. మార్చి నెలలో పెదలకు అందజేయడం జరుగుతుందని మంత్రి కేటిఆర్ ప్రకటించిన పనులు నత్తనడక కోనసాగడం జరుగుతుందని అన్నారు.నిర్లక్ష్యంగా వ్యవహిరిస్తున్న అధికారులు,కాంట్రాక్టలపై చర్య తీసుకోవాలని అన్నారు.పనులను వెగవంతంగా పూర్తి చేసి ఇండ్లలను పంపిణి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొడం రమణ, ఎల్లారెడ్డి, గణేష్ , దేవదాస్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా అక్రమ మట్టి రవాణా

**- నిబంధనలకు తూట్లు, ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు**
**- ప్రభుత్వ ఆదాయానికి గండి..**
**- అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాలని డిమాండ్**

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి, మొరం తవ్వకాలు చేపడుతున్నారు. గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలు, గుట్టలను అడ్డాగా చేసుకొని కొందరు వ్యక్తులు యథేచ్ఛగా అక్రమ మట్టి రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**ఇదీ సంగతి...**

మండలంలోని పాపయ్యపల్లె, లక్ష్మీపూర్ గ్రామాల్లో ఉన్న గుట్టలను, చెరువులను, కుంటలను మట్టి, మొరం తవ్వకాల కోసం వినియోగిస్తున్నారు. ఇక్కడ అక్రమ మట్టి, మొరం రవాణా నిరంతరం సాగుతోంది. గ్రామాల్లో మట్టి తవ్వకాలు చేపడుతూ ఇంత దందా చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జేసిబిల సాయంతో తవ్వకాలను



చేపడుతూ ట్రాక్టర్‌కు 500 రూపాయల నుంచి 600 రూపాయల వరకు ట్రిప్పు చొప్పున తీసుకుంటూ ఆ ప్రాంతాలను లోయలుగా మారుస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల పేరిట అధికారులకు తెలుపుతూ ప్రైవేటు వ్యక్తులు చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలకు, ఇతరత్రా నిర్మాణాలకు మట్టిని, మొరం మును తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. అక్రమ మట్టి తవ్వకాలను అధికారులు నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

**గురియాల బోర్ గుట్టను తోడేస్తున్నారు...**

ప్రకృతి సంపదను కాపాడుకోవాల్సింది పోయి, ధనార్జనే ధ్యేయంగా గుట్టలనే కొల్లగొడుతున్నారు. లక్ష్మీపూర్‌నుండి చీర్లవంచకు వెళ్లే రోడ్డు పక్కన 545 సర్వే నెంబర్‌లో ఉన్న గురియాల బోర్ గుట్టను అక్రమ మట్టి దందా వ్యాపారులు తోడేస్తున్నారు. జెసిబిల సాయంతో రాత్రి, పగలు తేడా లేకుండా నూతన ఇండ్ల నిర్మాణాలకు, రోడ్డు మరమ్మతులకు, వెంచర్లకు ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. ఇలా గుట్టలను తవ్వుతూ మట్టిని తరలించడం వల్ల రోజు రోజుకు గుట్టల ఆకృతి ప్రశ్నార్థకంగా మారుతోంది. సహజ వనరులను కాపాడాల్సిన అధికారులు ఏం చేస్తున్నారని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**వాహనాల నెంబర్ ప్లేట్స్ తొలగించి దందా...**

అక్రమ మట్టి రవాణాను సాగించేటప్పుడు



వాహనాల యొక్క నెంబర్ ప్లేట్స్ తీసేసి దర్జాగా అక్రమ దందాను సాగిస్తున్నారు. అక్రమ రవాణా చేసే ట్రాక్టర్లను మితిమీరిన వేగంతో ఎలాంటి అనుభవం లేని మైనర్లు నడపడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

## శ్రీ సీతారామ కళ్యాణోత్సవంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**- అయోధ్య, వీరాపూర్, రామాజీపేట, తాట్లవాయి గ్రామాల్లో కళ్యాణోత్సవంలో పూజలు**

*రాయికల్, ప్రభాతవార్త :*



రాయికల్ మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం శ్రీరామనవమిని పురస్కరించుకొని నిర్వహించిన సీతారామ కళ్యాణోత్సవంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. రాయికల్ మండలం అయోధ్య, వీరాపూర్, రామాజీపేట, తాట్లవాయి గ్రామాల్లోని శ్రీసీతారామ ఆలయాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సందర్శించారు. శ్రీసీతారాముల కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని సీతారాముల ఉత్సవమూర్తులకు పూజలు చేశారు. ఆలయ అర్చకులు జీవన్‌రెడ్డిని శాలువాతో సన్మానించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. ఎమ్మెల్సీ వెంట గోపు రాజిరెడ్డి, రవీందర్‌రావు, రమేష్, అల్లకొండ సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## కన్నుల పండువగా రాములోరి కళ్యాణం

**- పెద్ద ఎత్తున కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు**

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*



గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీసీతారామస్వామి ఆలయంలో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం గురువారం కన్నుల పండువగా వైభవోపేతంగా జరిగింది. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణలతో ఆలయం ముందున్న కళ్యాణ మండపంలో భద్రాచలంలో జరిగే విధంగా శ్రీసీతారామస్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం స్వామివారికి మంగళహారతులతో పాటు కట్న కానుకలు సమర్పించుకున్నారు. కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం పాల్గొన్నారు. నాఫ్సాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని కట్న కానుకలు సమర్పించారు. కళ్యాణం పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకుని మండల పరిధిలోని రాజేశ్వరరావు నగర్ కాలనీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు కళ్యాణ మహోత్సవానికి తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. స్వామివారి కళ్యాణం నుండి మొదలుకొని 9 రోజుల పాటు మండల కేంద్రంలో శ్రీసీతారామస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి బ్రహ్మోత్సవాలను తిలకించనున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గ్రామంలో జాతర సందడి నెలకొంది. బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ దగ్గరుండి ఏర్పాట్లు చేస్తున్నారు.

## ముందురోజు డంపు తర్వాత రోజు జంపు

**- అక్రమ ఇసుక రవాణాను కొత్త పుంతలు తొక్కించి అధికారులకే సవాల్ విసురుతున్న ఇసుక మాఫియా**

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



మండలంలోని మానేరు పరివాహక ప్రాంతాలైన కొండాపూర్, రామలక్ష్మణపల్లె, ఆవునూరు, తుర్కపల్లె, గ్రామ శివార్లలో నక్కవాగు పరివాహక ప్రాంతమైన నిమ్మవారిపల్లె, గన్నేవారిపల్లె, గ్రామ శివారులో పోలీసు, రెవెన్యూ అధజకారుల కళ్లుగప్పి యథేచ్ఛగా అక్రమంగా ఇసుకను డంప్ చేస్తూ తర్వాత రాత్రి వేళల్లో డంపును ట్రాక్టర్లు, టిప్పర్లు, ఇతర వాహనాల ద్వారా మండల పరిధి దాటిస్తూ అంతర్ జిల్లాకు చేరవేసి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలతో పోలీసులు, కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు గతంలో విస్తృతవిడిగా నడిచిన అక్రమ ఇసుక రవాణాకు ఒకే విధంగా చెక్ పెట్టడంతో చుట్టుపక్కల ఇసుకకు డిమాండ్ భారీగా పెరిగి అధిక రేటు పలుకుతుండడంతో అక్రమ ఇసుక రవాణాదారులు ఇసుక దందాను కొత్త పుంతలు తొక్కిస్తూ ముందురోజు డంపు తర్వాతిరోజు జంపు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ సహజ సంపదను తరలిస్తూ అధికారుల కంటే ఎక్కువగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలతో పాటు కార్లలో గస్తీ కాస్తూ ముఖ్య కూడళ్లలో సమాచారం ఇవ్వడానికి మనుషులను ఏర్పరుచుకొని అధికారుల ఇళ్లవద్ద, వాహనాల చుట్టూ కాపుకాస్తూ ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ అధికారులు బయటకు వెళ్లగానే ఇసుక బండ్లు నిలిపివేయడం, లోపలికి వెళ్లగానే తరలించడం చేస్తున్నారని సమాచారం. ఈ మధ్యకాలంలో ఓ అధికారి నివసిస్తున్న కాలనీ వాసులు ఎంటి సార్ చీకటి పడగానే కొందరు వ్యక్తులు మీ వాహనాన్నే కాపు కాస్తున్నారనగానే వారికి సమాధానం చెప్పలేక ఆ అధికారి మౌనంగా ఉండిపోయినట్లు సమాచారం.. ప్రశ్నించిన వారిని బెదిరించడంతో పాటు ట్రాక్టర్ ఎక్కిస్తామని భయపెట్టిన సంఘటనలు లేకపోలేదు. గతంలో ఆర్‌ఐ పైకి ట్రాక్టర్‌ను దూసుకు తేగా కాలికి గాయమైన రోజులు ఉండడంతో వారిని ప్రశ్నించడానికి పౌరులు జంకుతున్నారు. కొత్త పుంతలు తొక్కి అధికారులకే సవాల్ విసురుతున్న ఇసుక మాఫియాపై ప్రత్యేక దృష్టిసారించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*



తంగళ్లపల్లి మండల కేంద్రంతో పాటు తాడూర్, గోపాల్‌రావుపల్లె, రామన్నపల్లె, మండేపల్లి, జిల్లెల్ల, గండిలచ్చపేట, ఇందిరమ్మ కాలనీ, చిన్న లింగాపూర్, కస్బె కట్కూర్ గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీరామనవమి సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆలయాలను సుందరంగా అలంకరించారు. సీతారాముల ఉత్సవమూర్తులను ఊరేగింపుగా కళ్యాణ మండపానికి తీసుకువచ్చి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా జరిపించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కళ్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, సర్పంచులు, ఎంపిటిసిలు, పలు పార్టీల నాయకులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం

**- మండల వ్యాప్తంగా మోగిన పెళ్ళి బాజాలు, సహపంక్తి భోజనాలు**

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

శ్రీరామనవమి సందర్భంగా మండలంలో భక్తులు సీతారాముల కళ్యాణం గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ జనగామ శరత్‌రావు, రైతుబంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్యలు మండల వ్యాప్తంగా జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు. అక్కడ భక్తులతో పాటు ఆ గ్రామ



ప్రజాప్రతినిధులను పలకరిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించారు. మండల వ్యాప్తంగా జరిగిన ఈ వేడుకల్లో ఏ గ్రామానికి ఆ గ్రామంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని మంగళ వాయిద్యాల మధ్య వీక్షించి తరించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను తీసుకుని ఆలయ కమిటీ వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సహపంక్తి భోజనాలు చేశారు.

# కళ్యాణం...కమనీయం..

- వేములవాడ రాజన్న సన్నిధిలో వైభవంగా రాముని లగ్గం...
- స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి





వేములవాడ, ప్రభాతవార్త :
సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం శ్రీసీతారామ కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీసీతారామచంద్రస్వామి రామాలయం నందు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ గెస్ట్‌హౌస్ ముందు ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపం లో శ్రీసీతారాముల కళ్యాణాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆలయంలో శ్రీస్వామివారికి ఉదయం మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీసీతారామచంద్రస్వామివారికి పంచ ఉపనిషత్తుల ద్వారా రుద్రాభిషేకం గావించారు. ఉదయం 9.35 నిమిషాలకు ప్రారంభమైన కళ్యాణ వేడుకలు మధ్యాహ్నం 1 గంట వరకు జరిగాయి. 11 గంటల 45 నిమిషాలకు అభిజిత్ లగ్నం సుముహూర్తమున శ్రీస్వామివారి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున మున్సిపల్ చైర్పర్సన్ మాధవి పట్టువస్త్రాలు సమర్పించారు. కళ్యాణం అనంతరం అర్చకులు పూర్ణాహుతి చేశారు. సాయంత్రం అంతరాలయంలో డోలోత్సవం, వసంతోత్సవం నిర్వహించారు. ఉగాది పర్వదినం నుండి ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. హరిహర క్షేత్రంగా భాస్కర క్షేత్రంగా పిలువపడుతున్న వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో శివుడికి, రామునికి సమానంగా పూజలు నిర్వహించడం అనాదిగా ఆనవాయితీగా వస్తోంది. ఆలయంలో శ్రీసీతా రాముల కళ్యాణ వేడుకలు లక్షలాది భక్తుల మధ్య వైభవంగా నిర్వహించారు. వేములవాడ రాజన్న సన్నిధిలో మహాశివరాత్రి జాతర తర్వాత అతిపెద్ద జాతరగా శ్రీరామనవమి ఉత్సవాలు జరుగుతాయి. కన్యాదాతలుగా విజయసారధి దంపతులు వ్యవహరించారు. స్వామివారి కళ్యాణ తంతు జరిగి అక్షింతలు పడగానే వెంటనే ఒకరికొకరు తలపై తలంబ్రాలు పోసుకొని శివున్ని పెళ్లిచేసుకున్నట్లుగా భావిస్తారు. జోగినులు పార్వతులు భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. స్వామివారి కళ్యాణానికి పట్టణ ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని సదుపాయాలు కల్పించడంతో కళ్యాణం సాఫీగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, పాలకవర్గం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ఆలయ ఈవో కృష్ణప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

## నెంబర్‌లేని వాహనాలు నడిపితే చర్యలు

- ఎల్లారెడ్డిపేట సీఐ మొగిలి

గంభీరావుపేట, ప్రభాతవార్త :



నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎల్లారెడ్డిపేట సిఐ మొగిలి హెచ్చరించారు. గురువారం సాయంత్రం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో ఎస్ఐ మహేష్గౌ కలిసి పోలీసు సిబ్బంది వాహనాల తనిఖీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. సరైన పత్రాలు లేకుండా ఉన్న వాహనాలకు జరిమానా విధించారు. నెంబర్ ప్లేట్ సరిగా లేకపోయినా, ట్యాంపరింగ్‌కు పాల్పడినా, హెల్మెట్ ధరించకుండా, వాహనానికి సరైన పత్రాలు లేకపోయినా చర్యలు తప్పవని అన్నారు. వాహనాల తనిఖీలో దాదాపు 12 వాహనాలు అదుపులోకి తీసుకున్నారు. సరైన పత్రాలు చూపి వాహనాలు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. సిఐ వెంట స్థానిక ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సనుగులలలో హనుమాన్ భక్తుల శోభాయాత్ర

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో శ్రీరామనవమి పురస్కరించుకుని గురువారం హనుమాన్ భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. గ్రామంలో హనుమాన్ ఫ్లెక్సీ, జెండాలను చేతభూని ర్యాలీ నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుండి ప్రధాన వీధుల గుండా హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్, ఆంజనేయస్వాములు బుర్ల రెడ్డి, సుదర్శన్, మహేష్, లక్ష్మినారాయణ, సతీష్, కృష్ణ, శ్రీనివాస్, రామిడి సాయి, పృథ్వి, బొల్లిపెల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణంలో అడిషనల్ డిఆర్‌డివో

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో శ్రీహనుమాన్ దేవాలయంలో గురువారం జరిగిన సీతారాముల స్వామి కళ్యాణంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు డిఆర్‌డివో చీకోటి మదన్‌మోహన్ స్వప్న దంపతులు పాల్గొని కన్యాదానాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన ఐతం వెంకటేశ్వర్లు కళ్యాణ వేడుకలకు అన్ని రకాలుగా సహకరించారు. గ్రామ సర్పంచ్ నేతికుంట జలపతి స్వప్న దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కళ్యాణ వేడుకలకు జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, జడ్పీటీసీ నాగం కుమార్, అల్లాడి రమేష్, మార్త సత్తయ్య, వెంకట్‌రెడ్డి, రాకేష్, పొద్దుపొడుపు లింగారెడ్డి, హనుమంతరెడ్డి, ఇందూరి మధు, ధర్మపురి శ్రీనివాస్, సంతపూరి బాలు, చిలుక పెంటయ్యతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పేపర్ ఏజెంట్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

తంగళపల్లి, ప్రభాతవార్త :



సిరిసిల్ల పేపర్ ఏజెంట్స్ అసోసియేషన్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎల్లే రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులుగా మెరుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పోచంపల్లి రాజా, కోశాధికారిగా బొద్దుల బాలకృష్ణ, గౌరవ సలహాదారులుగా బైరి దేవదాస్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పేపర్ ఏజెంట్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన బిజెపి నాయకులు కనమేణి చక్రధర్‌రెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త :



బిజెపి నాయకులు కనమేణి చక్రధర్‌రెడ్డి శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలంతా సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతున్ని కోరుకున్నానని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామం కాషాయమయంగా మారడం ఆనందంగా ఉందని రానున్న రోజుల్లో రాముల వారి ఆశీర్వాదంతో సిరిసిల్ల నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేస్తామని అన్నారు. వారి వెంట బిజెపి మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి, గూడ బాల్‌రెడ్డి, పెంజర్ల కళ్యాణ్, కోల కృష్ణ, వరి వెంకటేశ్, రాజు, తోట ధర్మేందర్ ఉన్నారు.

## అన్నదానం నిర్వహించిన శాశ్వత అన్నదాత ఎంపీపీ శరత్‌రావు

ముస్తాబాద్, ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని మంగళగడ్డ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు శాశ్వత అన్నదాతగా నిలిచిన ఎంపీపీ జనగామ శరతరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వయంగా ఎంపీపీ చేతుల మీదుగా భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండారి సత్తయ్యతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి ఉత్సవాలు ప్రశాంతం

- ఎస్ఐ వెంకటేశ్వర్లు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



శ్రీరామనవమి సందర్భంగా మండల వ్యాప్తంగా జరిగిన ఊరేగింపు ఉత్సవాలు, సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయని ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. తన సిబ్బందితో కలిసి మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిసూ బందోబస్తు నిర్వహించిన ఎస్ఐ వెంకటేశ్వర్లు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మహిళా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టారు. అనంతరం రామలక్ష్మణపల్లెలో సీతారాముల కళ్యాణాన్ని వీక్షించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

శాలిగౌరారం, మార్చి 30 ప్రభాతవార్త
మండల కేంద్రంలో ఏప్రిల్ 2న నిర్వహించనున్న బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ఆత్మీ సమ్మేళనానికి మండలంలోని బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కలంపై ఖాకీల కన్నెర్ర..

- రాములోరి కళ్యాణం కవరేజ్ కి వెళ్ళిన మిత్రులకు అవమానం
-ఆలయ కార్యనిర్వాహణాధికారి జారీ చేసిన పాసులను చించి విసిరి పారేసిన హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి
- మండుటెండలో రోడ్డుపై బైఠాయించి ఏసిపికి వ్యతిరేకంగా నిరసన తెలిపిన మీడియా సంఘాలు
-ఏసిపి మీడియా పాసులు చించి మీడియా ప్రతినిధులను అవమానించడం అనైతిక చర్య మీడియా సంఘం ప్రతినిధులు నర్సిని శ్రీనివాస్, నేదురి సమ్మయ్య, చౌడమల్ల మోహన్



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
ఇల్లందకుంట శ్రీసీతారాముల కళ్యాణంలో హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి అత్యుత్సాహం ప్రదర్శించారు. అపర భద్రాద్రిగా పేరొందిన ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో గురువారం నిర్వహించిన సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని కవరేజ్ చేయడానికి వెళ్ళిన మీడియాకు ప్రవేశం లేదంటూ ఆలయ కార్యనిర్వహణ అధికారి ఇచ్చిన మీడియా పాసులను చింపి మీడియా ప్రతినిధులపై దురుసుగా ప్రవర్తించారు. కళ్యాణాన్ని కవరేజ్ చేయాలంటే పోలీసు అనుమతి తప్పనిసరి ప్రవర్తించారు. కళ్యాణాన్ని కవరేజ్ చేయాలంటే పోలీస్ అనుమతి తప్పనిసరి అని హుకుం జారీ చేయడం పోలీసుల అహంకారానికి అద్దం పడుతుందని పలువురు మీడియా మిత్రులు అక్రోషం వెళ్ళగక్కారు. ఆలయ నిర్వహణ అధికారి సంతకం చేసిన పాసులు చెల్లవంటూ తన దస్తూరి ఉన్న పాసులు మాత్రమే చెల్లుబాటు అవుతాయని వెంకట రెడ్డి పరుష పదజాలంతో మీడియా ప్రతినిధులపై అక్రోషం వెళ్ళగక్కుతూ పోలీసులతో దాడికి యత్నించడం దురదృష్టకరమని, సదరు అధికారి చర్యలను తీవ్రంగా ఖండించిన మీడియా సంఘాల ప్రతినిధుల ఫోటోలను తీసి వారిపై కేసులు నమోదు చేయాలని కిందిస్థాయి అధికారులకు హుకుం జారీ చేయడంపై పలువురు మీడియా సంఘ ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు సదరు అధికారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన అక్రిడేషన్ కార్డులను చూపించిన కూడా అక్రిడేషన్ కార్డుల పైన కూడా తన సంతకం ఉండాలని అప్పుడే తన డివిజన్ పరిధిలో చెల్లుబాటు అవుతాయని దురుసుగా ప్రవర్తించడం పట్ల సదరు అధికారి అహంకారపూరిత మనస్తత్వం తెలుస్తుందని పలువురు రాజకీయ నాయకులు మీడియా మిత్రులు తీవ్రంగా దుయ్యపట్టారు. సదరు అధికారి చర్యలను నిరసిస్తూ కరీంనగర్ సిపి కి ఫిర్యాదు చేయనున్నట్లు పలువురు మీడియా ప్రతినిధులు తమ ఆవేదనను వెల్లబుచ్చారు.

**- ఏసిపి మీడియా పాసులు చింపడం అనైతిక చర్య**
ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం కవరేజ్ కు వచ్చిన మీడియా మిత్రుల పాస్‌లను హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి చింపి బయటకు పంపియ్యడం అనైతిక చర్య అని జమ్మికుంట మీడియా సంఘాల ప్రతినిధులు నర్శిని శ్రీనివాస్, నేదురు సమ్మయ్యలు గురువారం తీవ్రంగా ఖండించారు. ఏసిపికి తెలిపిన వచ్చి వివిఐపి గ్యాలరీలో కూర్చోబెట్టడం బాధకరమని అన్నారు. గొప్ప చరిత్ర కలిగిన ఇల్లందకుంట కు మీడియా వల్లే కదా ఇంత ప్రాచుర్యం లభించింది. దాన్ని దృష్టిలో పెట్టుకుని అయిన మీడియాను కనికరించక పోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా కవరేజ్ చేసే వారిపై అక్కసు వెళ్ళగక్కడం పోలీసులకు తగదు అన్నారు. మీడియా మిత్రులకు బేషరతుగా ఆ సీతారామచంద్రస్వామి సాక్షిగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని యెడల మీడియా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తీవ్రంగా హెచ్చరించారు.

## ఏఎల్‌పిలో ప్రమాదం.. తప్పిన ప్రాణప్రమాదం

**రామగిరి, మార్చి30, ప్రభాతవార్త**



మండలంలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో గురువారం ఉదయం షిఫ్టులో 10గంటల ప్రాంతలో ప్రమాదం జరిగింది. అయితే ఈప్రమాదంలో బదిలీ కార్మికుడు శ్రీనివాస్‌కి ప్రాణాపాయం తప్పి గాయాలయ్యి బయటపడ్డాడు. వివరాల్లోకి వేళ్ళితే రోజులాగే విధులకు హాజరైన బదిలీ కార్మికుడు కటికేనపల్లి శ్రీనివాస్ గురువారం 80టీజీ లెవల్ వద్ద క్లీనింగ్ పనులు నిర్వహిస్తున్నాడు. ఈక్రమంలో సైడ్‌ఫాల్ జరిగి బొగ్గు పెళ్ళ పడింది. దీంతో అక్కడే ఉన్న కటికేనపల్లి శ్రీనివాస్ నడుపై బొగ్గు పెళ్ళ పడి కుప్పకోలిపోయాడు. వేంటను అతన్ని స్థానిక డిస్పెన్సరీకి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కొరకు గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా అక్కడ చికిత్సలు చేసిన వైద్యులు ఎడమ కాలు విరిగిందని తేల్చి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. అదే విధంగా గని పిఓ కొలిపాక నాగేశ్వర్ రావును దీనిపై సంప్రదించగా ప్రమాదం జరిగింది నిర్ధారించారు. అదే విధంగా ప్రమాదం జరుగడంపై విచారణ వ్యక్తం చేశారు. మళ్ళీ ప్రమాదం జరుగకుండా ప్రదేశాన్ని పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా గాయపడిన శ్రీనివాస్‌కి అన్ని విధాలుగా సంస్థ తోడుటుందన్నారు. కాగా విషయం తెలుసుకున్న జనరల్ సెక్రటరీ, గని ఫిట్ సెక్రటరీ దాసరి మల్లేష్, తదితర నాయకులు శ్రీనివాస్ పర్మార్శించి ధైర్యంనిచ్చారు.

## మల్యాల మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గా చిన్న దుర్గయ్య



**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండల అంబేద్కర్ సంఘం నూతన కమిటి తో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమీటీలను ఌ ం ౦ ం వా ౦ ం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనంద్, జిల్లా అధ్యక్షులు ఆరేళ్ళ లక్ష్మి రాజాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా నక్క రాజం, అధ్యక్షులుగా బెజ్జంకి చిన్న దుర్గయ్య, ఉపాధ్యక్షులుగా కొత్తూరు చంద్రయ్య, అక్కనిపల్లి రవి, ప్రధాన కార్యదర్శిగా తదితల గణేష్, కోశాధికారిగా గుడిసె అలంకార్ లు ఎన్నికయ్యారు.

**- అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి.....**
గౌరవ అధ్యక్షులుగా మల్యాల ఈశ్వర్, చైర్మన్‌గా నక్క అనిల్, వైస్ చైర్మన్ గా పూదూరి చందు, నలువాల సంజవ్, ప్రధాన కార్యదర్శిగా మునుగురి రంజీత్, కోశాధికారిగా మారంపల్లి నారాయణ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షులు తోడేటి బాబు, నాయకులు రవి, వెంకట స్వామి పాల్గొన్నారు.

## కొండగట్టులో కమనీయంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవం



**మల్యాల, ప్రభాత వార్త:**
ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీసీతారాముల వారి కళ్యాణం ఉత్సవానికి ఘనంగా ఏర్పాట్లు చేసి ప్రత్యేక వేదిక పై ఉత్సవమూర్తులను ప్రతిష్టించి వేద మంత్రాల మధ్య కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కాగా సీతారాముల వారి కళ్యాణోత్సవానికి ఎమ్మెల్సీ కవిత, చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ పట్టు వస్త్రాలను పంపించారు. రాములవారి కళ్యాణోత్సవం తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్‌పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, ఆలయ ఈవో వెంకటేష్, సహాయ ఈవో శ్రీనివాస్,మారుతి పాల్గొన్నారు.



## రామగిరిలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**రామగిరి, మార్చి30, ప్రభాతవార్త**
రామగిరి మండలంలోని సెంటినరీకాలనీలోని శ్రీకోదండ రామాలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారాముల కళ్యాణంను వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం శ్రీరామనవమిని పురస్కరించుకుని సెంటినరీకాలనీలోని శ్రీకోదండ రామాలయంలో ఆలయ చైర్మెన్ పూదరి సత్యానారాయణ గౌడ్ ఆధ్వర్యంలో, కల్వచర్ల గ్రామం పరిధిలోని అంజనేయా ఆలయంలో సర్పంచ్ గంట పద్మ ఆధ్వర్యంలో, రత్నాపూర్‌లోని శ్రీకోదండ రామాలయంలో సర్పంచ్ పల్లె ప్రతిమల ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే సెంటినరికాలనీలోని రామాలయంలో సీతారాముల కళ్యాణంకు పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను ఆలయ చైర్మెన్ పూదరి సత్యానారాయణ గౌడ్, సెక్రెటరీ ముప్పిడి రవీందర్, ఆర్జీ3 జీయం టివిరావు, దేవ శ్రీనివాస్‌లు సమర్పించారు. కళ్యాణ కవత్తుకు ముందుగా ఆలయంలో ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. బంగారు ఆభరణాలు, పట్టు వస్త్రాలతో సీతారాములను అందంగా అలకరించారు. పలు ప్రాంతాల నుంచి తీసుకుచ్చిన పుష్పాలతో కళ్యాణ వేదికను తీర్చిదిద్ది వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణంను జరిపించారు. అలాగే ఈ వేడుకల్లో జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్, కాటారం పిఏసీఎస్ చల్లా నారాయణరెడ్డి, జెడ్పీటీసీ శారధలు తదితరులు పాల్గొన్ని ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారి కళ్యాణంను తిలకించేందుకు భారీ ఎత్తున తరలివచ్చిన ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మధ్యహ్నాం కమీటీ సభ్యులు భక్తులకు అన్నదానం కార్యక్రమంను చెప్పట్టారు.

## పోరండ్లలో వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణ

**-- శ్రీ సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సర్పంచ్ రెడ్డి త్రివేణి తిరుపతి రెడ్డి, తిమ్మాపూర్ ఎంపిడివో చింతల రవీందర్**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీసీతారాముల కళ్యాణం మహోత్సవం వేడుకలు సర్పంచ్ రెడ్డి త్రివేణి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శ్రీసీతారాముల కళ్యాణానికి భద్రాచలం నుండి ప్రత్యేకంగా తలంబ్రాలు, లడ్డు ప్రసాదం పంపించినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రభుత్వం తరపున ఎంపిడివో చింతల రవీందర్ రెడ్డి ప్రత్యేకంగా పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఆలయ పూజారులు సీతారాముల కళ్యాణ మహోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు. అనంతరం అన్నదానం



చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి త్రివేణి, ఉప సర్పంచ్ కిన్నెర సతీష్, ఎంపిటిసి చింతల రజిత, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

# తాడికల్ లో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం

శంకరపట్నం, ప్రభాత వార్త:



వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం తాడికల్, ముత్తారం ఇప్పలపల్లి వివిధ గ్రామాల్లో హనుమాన్ దేవాలయంలో గురువారం నిర్వహించారు. తాడికల్ గ్రామంలో సర్పంచ్ కీసర సుజాత సంపత్, ఎంపిటిసి బుద్ధార్తి వరలక్ష్మి సంపత్ ఆధ్వర్యంలో జరిపించారు. వివిధ గ్రామాల్లో భక్తులు పెద్ద పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను జరుపుకున్నారు. సర్పంచ్, ఎంపిటిసి ఇంటి నుండి సీతమ్మ వారిని పుస్తె, మట్టేలతో ఊరేగింపుగా తీసుకువచ్చి హనుమాన్ దేవాలయం దగ్గర భక్తిని పరవశింపజేస్తూ బ్రాహ్మణులు రమేష్ శర్మ, పవన్ శర్మ వేద మంత్రోత్సా వాల మధ్య శ్రీసీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికి శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవంను బ్రాహ్మణులు వారి పట్టాభిషేకం ను కళ్ళకు కట్టినట్లుగా వివరించారు. శ్రీరాముడు వసంత రుతువులో చైత్రశుద్ధ నవమి గురువారం నాడు పునర్వాసును నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేత యుగంలో జన్మించినాడని, ఆ మహానీయుని జన్మదినం ప్రజలందరూ పండుగ జరుపుకుంటారని, 14 సంవత్స రాముల రావణ సంహారం తర్వాత శ్రీరాముడు సీతా సమేతంగా అయోధ్యలో పట్టాభిషేకుడైనాడు, ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడు జరిగిందని ప్రజలు విశ్వాసంగా శ్రీ సీతారాముల కళ్యాణం కూడా అదే రోజు జరిగిందని శ్రీరామ నవమి పండుగను స్వామి జన్మదినం గాను సీత మాతతో కళ్యాణ మహోత్సవం గాను జరుపుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమ మహోత్సవంలో

# ఓదెల మల్లన్న సన్నిధిలో కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీసీతారాముల కళ్యాణ మహోత్స వానికి ఎంపిపి కునారపు రేణుకాదేవి, ఆలయకమిటి చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఆలయ ఈవో బి. సదయ్యలు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. సీతారాముల కళ్యాణ మహోత్స వానికి వివిధ గ్రామాల నుండి ప్రజలు తండోపతండాలుగా వచ్చి స్వామివారి కళ్యాణాన్ని చూసితరించారు. శ్రీసీతారామ చంద్రస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితులు, అర్చకులు ఆరుట్ల శ్రీనివాస చార్యులు, అరుట్ల నరసింహ మూర్తి వారి బృందం కళ్యాణం వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణానికి తలంబ్రాలు కానుకలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, లంబాడి తండా సర్పంచ్ గుగులోతు లక్ష్మి వస్త్రం నాయక్, కోమిర ఎంపిటిసి ఐరెడ్డి సరోజన కిషన్ రెడ్డి, ఆలయ కమిటి డైరెక్టర్లు ఆరెల్లి మొండయ్య, డాక్టర్ సతీష్, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, చింతం వెంకటస్వామి, పర్వాటి మహేందర్ రెడ్డి, రౌతు స్వర్ణలత జలపతి, చింతం వెంకట స్వామి, మూడెత్తుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, చింతం మొగిళి, బోడకుంటి మహేందర్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**- రాముని కళ్యాణాలతో కళకళలాడిన గ్రామాలు**

మంథని - ప్రభాతవార్త





శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మంథని ప్రాంతంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను గురువారం భక్తులు అంగర ంగవైభవంగా నిర్వహించారు. శ్రీరాముని కళ్యాణ వేడుకలను అబిజిత్ ముహూర్తంలో సీతారాముల దేవాలయాలతో పాటు ముఖ్యమైన పలు దేవాలయాల్లో భక్తులు ఘనంగా నిర్వహించారు. మంథని పట్టణశివారులోని గోదావరినదీ తీరంలో ఉన్న శ్రీరాముని దేవాలయంలో అత్యంత వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఆలయ అర్చకులు గట్టు రామశాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించటానికి మంథని నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి అనేక మంది భక్తులు ప్రత్యేక వాహనాల్లో తరలివచ్చారు. అదేవిదంగా పట్టణంలోని శ్రీ అయ్యప ్ప స్వామి దేవాలయంలో, శ్రీ షిర్డి సాయిబాబా దేవాలయంలో, శ్రీ పుట్టపర్తి సాయిబాబా దేవాలయంలో, ఎరుకలగూడెంలోని హనుమాన్ దేవాలయంలో, శ్రీరాంనగర్‌లోని సీతారాముల దేవాలయంలో పట్ ్టణంలో ఆనాది వస్తున్న ఆచారం ప్రకారం దాహగం లింగన్న నివాసంలో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం వైభవంగా నిర్వహించి అన్నదానం చేపట్టారు. అదేవిదంగా రాత్రి సమయంలో పట్టణంలోని శ్రీ లక్ష్మినారాయణస్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వేదపండితులు ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించటానికి పట్టణంలోని అనేక మంది భక్తులు తరలివచ్చారు. మంథని పట్టణంతో పాటు పలు గ్రామాల్లో నిర్వహించిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైనారు.

### మంథని మండలంలో...

శ్రీరామనవమిని పురస్కరించుకుని మంథని మండల పరిధిలోని గుంజపడుగులోని రామస్వామి గోపాలస్వామి దేవాలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణం పురోహితులు నిర్వహించారు. అదేవిధంగా నాగారం, కన్నాల, ఎక్లాస్‌పూర్, మైదుపల్లి, శ్రీరాంనగర్, ఆరెందతో పాటు పలుగ్రామాల్లో సీతారాముల కళ్యాణ వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక గ్రామాల్లో అన్నదానాలు నిర్వహించారు. శ్రీరామనవమి సందర్బ ంగా పట్టణాలు, గ్రామాలు అన్ని రాముని కళ్యాణ వేడుకలతో సందడిగా మారింది.

# వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలల్లో సీతారామాంనేయ, హనుమాన్ దేవాలయాల్లో శ్రీసీతారాముల కళ్యాణం అర్చకులు వేదమంత్రోచ్చనలతో స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరిపిచారు. శ్రీసీతారాముల కళ్యాణ వేడుకల్లో ఎంపీపీ తోట నారాయణ, జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, బీఆరెస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, వైస్ఎంపీపీ చీటి స్వరూపలు పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మెన్లు, భక్తులు గ్రామస్తులు




# గుంపులలో అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణం

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని ఓదెల వివిధ గ్రామాలతో పాటు గుంపుల గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా రామభద్ర ఆలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు, శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో పాలొనగన్నారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా విజయ రమణ రావు మాట్లాడుతూ..... శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్స వానికి వచ్చిన ప్రజలకు అలాగే మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీసీతారాముల వారి ఆశీస్సు లు ఉండాలని వారు స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిప్పారపు చిరంజీవి, ఎంపిటిసి తిప్పారపు శారద సంపత్, ఉప సర్పంచ్ గట్టు మహేష్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది పనితీరుపై జిల్లా వైద్యాధికారి ఆగ్రహం

**- గంభీరావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

గంభీరావుపేట, ప్రభాతవార్త :



వైద్య సిబ్బంది పనితీరుపై జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు స్వీపర్లు మందులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఫార్మాసిస్టు అందుబాటులో లేని పక్షంలో ఏఎన్ఎంల ద్వారా మందులు ఇవ్వాలని సూచించారు. ఇకముందు ఇలాంటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని వైదా ్యధికారి సృజన్‌ను ఆదేశించారు. వారం రోజుల్లో మరికొంతమంది వైద్య సిబ్బంది వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వైద్యాధికారి వెంట పోతుగల్ సూపర్‌వైజర్ లింగంలు పాల్గొన్నారు. జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ సమయంలో ల్యాబ్ టెన్నీషియన్ సతీష్, సిబ్బంది అంజయ్యలు మాత్రమే అందుబాటులో ఉన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంతో పాటు మండలంలోని మానాల, దెగావత్ తండా తదితర గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా రుద్రంగిలో హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ స్వాములు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ స్వరూపారాణి, జడ్పీటీసీ మీనయ్యతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు వేంట హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలి

**రామగిరి, మార్చి30, ప్రభాతవార్త**

మండలంలోని సెంటీనరీకాలని నుంచి లద్నాపూర్ గ్రామం వరకు ప్రధాన రోడ్డు వేంట ఇరువైపుల ఆర్అండ్‌బీ అధికారులు హద్దురాళ్ళను ఏర్పాటు చేయాలని అదే విధంగా సింగరేణి అధికారులు అతి ఉత్సాహంతో పూటకోసం ఏర్పాటు చేసుకున్న చిరువ్యాపారుల కడుపు కొట్టడం మానుకోవాలని హితుపలికారు. వివరాల్లోకి వేళ్ళితే గురువారం రామగిరి మండలంలోని బీఆర్ఎస్ యువ నాయకుడు బురుగు రాజుగౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈప్రకటనలో మండలంలోని సెంటీనరీకాలని నుంచి లద్నాపూర్ వరకు ఉన్న ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఆర్అండ్‌బీ పరిధిలో పలువురు అక్కడక్కడా చెట్టకింద పండ్ల అమ్మకాలు, చిన్న చిన్న బండ్లను ఏర్పాటు చేసుకొని ఒక పూట వారి కడుపు నింపుకోవడంతో ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. అదే విధంగా దారి వేంట ప్రయాణికు తాజా పండ్లను, తదితర తిను



బండారాలు అమ్ముకుతూ జీవిస్తున్నారని అన్నారు. అయితే ఈరోడ్డుకు ఇరుపక్కల గల స్థలం సింగరేణిది అంటూ ఆర్జీ3 సింగరేణి సంబంధిత అధికారులు వారి పొట్టకొట్టడం మానుకోవాలని హితుపలికారు. దీంతో వారికి కుటుంబ పోషణకు ఇబ్బంది ఏర్పాడి పరోక్షంగా ఉపాధిలేకా దొంగలుగా మారేలా ఇది దోహదపడుతుదన్నారు. సింగరేణి వ్యాప్తంగా అనేక కోట్ల విలువ గల సింగరేణి స్థలాలు కబ్జాలో ఉన్నాయని అవి కనబడటం లేదా, పూట కోసం, సీజనల్ వ్యాపారంతో బతుకుతున్నా చిరువ్యాపారులే కనబడుతున్నారా...అని ఆయన ప్రశ్నించారు.

## రాజారంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం రాజారం గ్రామంలోని శ్రీ ఎర్నాకులం రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కొండ పై వెలసిన శ్రీ స్వామి వారి ఆలయంలో కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, మల్యాల మండలం జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. అంతేకాకుండా శ్రీరామనవమి వేడుకలను సర్పంచ్ ఎడపల్లి సుగుణ, నాయకులు ఎడపల్లి అశోక్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ఆముదాల పల్లిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

–డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

శంకరపట్నం మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో గురువారం భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక గొప్ప మహానుభావుడని భారత రాజ్యాంగ నిర్మాత అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆముదాలపల్లి సర్పంచ్ బత్తుల మానస, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, ఆముదాలపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## పోతూలురి చరిత్ర ఎంతో ప్రసిద్ధిగాంచింది

– ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త: పోతూలురి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర ఎంతో ప్రసిద్ధిగాంచిందని చొప్పదండి శాసన సభ్యులు సుంకే రవిశంకర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆద్వర్యంలో రెండవ రోజు నిర్వహిస్తున్న పోతూలూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్రను ఆయన వీక్షించి మాట్లాడారు. ఆయన రాసిన కాలజ్ఞానం ఎంతో ప్రసిద్ధికెక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, కొండగట్టు డైరెక్టర్ గొల్లపల్లి శ్రావణ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్, నాయకులు నలుమాచు రామకృష్ణ, గోవులకొండ ప్రతాప్, గొలిపెల్లి శంకరయ్య, పలువురు విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

## ఘనంగా రాములోరి కళ్యాణ వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలోని ఆలయాలలో రాములోరి కళ్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణవేడుకలను కనులార వీక్షించి తన్మయం పొందారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని అతి పురాతనమైన ప్రశస్థిగాంచిన రామాలయంలో, శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయంలో, ఆర్నకొండ లోని హనుమాన్ దేవాలయంలో, కొలిమికుంటలోని హనుమాన్ దేవాలయంలో, సీతారాముల కళ్యాణ వేడుకలను భక్తజన సంద్రంలో నిర్వహించారు. భక్తులకు తలంబ్రాలను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ఆలయాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిదులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలే పార్టీకి బలం బలగం

**గంగాధర ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం బలగం అని ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆచంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అరె శ్రీను బైక్ యాక్సిడెంట్ ప్రమాదంలో చనిపోగా గురువారం ఆయన కుటుంబానికి ప్రమాదబీమా చెక్కును అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలే కన్న బిడ్డలు అనిఅన్నారు. ప్రతి కార్యకర్త ను పార్టీ కాపాడుకుంటుందని అన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ ఇన్సూరెన్స్ ను కార్యనిర్వహక అద్యక్షులు మంత్రి కెటిఆర్ ప్రవేశపెట్టారని అన్నారు. కష్టపడే ప్రతి కార్యకర్తలను కుటుంబ సభ్యుడిగా చూసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు దేవాలయం డైరెక్టర్ పుల్కం నర్సయ్య, దూలం బాలాగౌడ్, నవీనరావు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాములవారి కళ్యాణానికి చల్లా విరాళం

**రామగిరి, మార్చి30, ప్రభాతవార్త**

మండలంలోని రామయ్యపల్లి గ్రామంలో గురువారం శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారాముల కళ్యాణంను వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా నిర్వహించారు. కాగా ఈవేడుకల్లో ఆహ్వానం మేరకు అతిధిగా పాల్గొన్న కాటారం పిఏసీఎస్ చైర్మెన్ చల్లా నారాయణరెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదే విధంగా గ్రామంలోని ప్రజలందరీని చల్లగా చూడాలని కోరుకున్నారు. అనంతరం ఈవేడుకల్లో భాగంగా తన వంతుగా రూ.5 వేలరూపాయాలను విరాళంగా అందించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దేవక్క, సర్పంచ్ రజితలున్నారు.

## కార్పోరేట్ స్థాయి విద్యను అందించడం అభినందనియం

– ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



**చొప్పదండి ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతంలో కార్పోరేట్ స్థాయి విద్యను అందించడం అభినందనియమని పట్టణంలోని వీణాధరి ఉన్నత పాఠశాల యాజమన్యాన్ని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అభినందించారు. ఈ మేరకు పట్టణంలోని వైశ్యభవన్‌లో కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ అద్యక్షతన నిర్వహించిన వీణాధరి ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో విద్యను అందించి ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడం హర్షదాయకమని అన్నారు. తక్కువ ఫీజులతో కార్పోరేట్‌విద్యను అందించి ఎందరో విద్యార్థులను ప్రభుత్వ, ప్రైవేటు దేశ విదేశాలలో స్థిరపడేట్లు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్బంగా పాఠశాలలో చదివి ఉద్యోగాలు పొందిన గుర్రం రాజేందర్ రెడ్డి, పిల్లలమర్రి రవళి ను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, కౌన్సిలర్ నలుమాచు జ్యోతి రామకృష్ణ, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, పాఠశాల డైరెక్టర్లు గుర్రం ఇంద్రసేనారెడ్డి, సిరిపురం నాగభూషణం, ఎలిగేటి సుధాకర్, పాఠశాల ప్రిన్సిపాల్ కొక్కుల శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్, కొలిమికుంట సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ నెరుమట్ల మల్లేశం, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యాక్షులు పుల్యాల లక్ష్మారెడ్డి, ట్రస్మా గౌరవ అద్యక్షులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, అద్యక్షులు గుర్రం ఆనందరెడ్డి, కోశాదికారి కునమల్ల దేవానంద్, కరస్పాండెంట్లు నాగోతు వినోద్‌కుమార్, తమ్మడి కనకరాజు,కుర్మచలం రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జీ గా ఎంపికైన యువతికి సన్మానం

**మల్యాల, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జూనియర్ సివిల్ జడ్జీ ఉద్యోగాల కోసం నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి మార్చిలో జరిగిన ఇంట ర్వ్యూలో కూడా అర్హత పొంది రాష్ట్ర హైకోర్టు పరిధీలో జూనియర్ జడ్జీగా అర్హత సాధించి జూనియర్ సివిల్ జడ్జీగా ఎంపికైన జోగినిపల్లి భవిష్య ను గురువారం మండలంలోని మద్దుట్ల గ్రామంలో ఘనంగా సన్మానించారు. వీర్నపల్లికి చెందిన మద్దుట్ల బంధువు జోగినిపల్లి అర్పిత రాజేశ్వర్ రావు కుమార్తె భవిష్య అతి చిన్న వయసులోనే జూనియర్ సివిల్ జడ్జీగా ఉత్తర్వులు అందుకోవడం పట్ల ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో నూకపల్లి సింగిల్ విండో చైర్మన్ బోయినపల్లి మధుసూదన్ రావు, మండల ఉపాధ్యక్షులు పోతాసు రవి, విండో డైరెక్టర్లు అరుణ్ రావు, మల్లరెడ్డి టిఆర్ఎస్ నాయకులు పున్నం శ్రీను, సత్యం రావు, కోసరీ ప్రభాకర్, తోట రవి, సుమన్, చైతన్ పాల్గొన్నారు.

## సర్పంచ్ కూతుర్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**చొప్పదండి ప్రబాతవార్త:**

మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన సర్పంచ్ మామిడి లావణ్య రాజేశంల కూతురు రమ్యశ్రీ కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాదపడుతుండగా కరీంనగర్‌లోని ప్రైవేటు హస్పిటల్‌లో చొప్పదండి శాసన సభ్యులు సుంకే రవిశంకర్ పరామర్శించారు. మంచినాణ్యమైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచించారు. త్వరగా కోలుకుంటావని ఆమేకు మనోధైర్యాన్ని కల్పించారు.

# కమనీయం.. సీతారాముల కళ్యాణం..

**- శ్రీసీతారాముల కళ్యాణం**

**- పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవం గురువారం కమనీయం రమణీయంగా జరిగింది. సీతారామచంద్రస్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి మేళతాళాల మధ్య వేద పండితుల వేదమంత్రోచ్చరణ మధ్య ఎదుర్కోళ్ళ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ దంపతులు సైతం సీతారాములకు పట్టు వస్త్రాలను సమర్పించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, జడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ సీతారాముల కళ్యాణాన్ని వీక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామాచార్యుల బృందం ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని వేలాదిమంది భక్తులు తిలకిస్తుండగా శాస్త్ర యుక్తంగా ఘనంగా సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. జిలకర బెల్లం తంతు పూర్తి కాగానే అమ్మవారికి తాళిని అలంకరింప చేశారు. సీతారాముల కళ్యాణాన్ని వీక్షించేందుకై భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. వేలాది మంది భక్తుల రామనామస్మరణల మధ్య ఆలయ ప్రాంగణం దద్దరిల్లింది. మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. జమ్మికుంట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాదాపు 30 వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా కళ్యాణాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తులకు సరియైన ఏర్పాట్లు చేయకపోవడంతో చాలా మంది అసహనం వ్యక్తం చేస్తూ బయటనే ఉండిపోయారు. పోలీసులు సైతం అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వారికి దగ్గరగా ఉన్న వారిని మాత్రమే లోపలికి అనుమతించుతూ ఇతరులను అనుమతించకపోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భగుడిలోని సీతారాములను దర్శించుకునేందుకు భక్తులు భారీగా బారులు తీరారు.

## విద్యార్థులు భయాన్ని వీడి ఉత్తమ ఫలితాలు సాధించాలి



**మల్యాల, ప్రభాత వార్త:** పదవ తరగతి విద్యార్థులు రాబోయే పరీక్షలలో భయాన్ని వీడి పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆధార్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ అన్నారు. మల్యాల మండలంలోని బలవంతపూర్, తాటిపల్లి, నూకపల్లి, రామన్నపేట, పోతారం, ఓగులాపూర్ గ్రామాలలో గల ప్రభుత్వ జడ్‌పి హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు సుమారు 30వేలు విలువ చేసే పరీక్ష ప్యాడులు, పెన్నులను, మాస్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులు పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలకు దీటుగా మన ఊరు మన బడి తో అధిక నిధులను వెచ్చించి ఎన్నో వసతులు కల్పించి విద్యా వ్యవస్థను పటిష్టపరుస్తుందని, పదవ తరగతి విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరేలా పరీక్షలలో ప్రతిభ చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు సంపత్, అశోక్, సాంబయ్య, కోటేశ్వర్, వీరేందర్, సాయి, రాజు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి, కొండపాక తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సీతారాముల కళ్యాణం గురువారం వైభవంగా జరిగింది. కాగా పోతిరెడ్డిపల్లి గ్రామానికి పరిపాటి వంశీయులు పక్షాన డాక్టర్ పరిపాటి రూపా శరత్ రెడ్డి లు కొండపాక లో ఆలయ కమిటి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించగా వందలాది భక్తుల నడుమ వేద పండితులు మంత్రోచ్చరణాల మధ్య కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కాగా పోతిరెడ్డిపల్లిలో కళ్యాణ నిర్వహణ తో పాటు అన్నదానానికి తిప్పని సమ్మయ్య, కొలిపెట్టి మొండయ్య, మహేందర్, సదానందం, తోట సంపత్ ల బృందంతో పాటు గ్రామస్థులు విరాళాలు సేకరించారు. తిప్పని చంద్రయ్య, తాళ్ళపల్లి శ్రీనివాస్, తిప్పని ప్రశాంత్, రాపల్లి పరుశురాములు, తిప్పని అజయ్, రాపర్తి శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**- బేతిగల్ లో హాజరైన ఎమ్మెల్యే ఈటల....**

వీణవంక మండలంలోని బేతిగల్ లో గురువారం జరిగిన సీతారాముల కళ్యాణంకు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరై సీతారాములను ఆశీర్వదించారు. ఆయన వెంట అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, ఎంపిటిసి మోరే స్వామి, మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ సంపత్ రావు, నేత మోటం వెంకటేష్ లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా సీతారాములు కళ్యాణ మహోత్సవం

భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

ఎమ్మెల్యే రసమయి ప్రత్యేక పూజలు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండలంలో వివిధ గ్రామాలలో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా అత్యంత వైభవంగా గురువారం నిర్వహించారు. మానకొండూర్ మండలంలోని గంగిపల్లి, లలితాపూర్, వెల్ది, అన్నారం, మానకొండూర్, లింగాపూర్ పలు గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా దేవాలయాలలో సీతారాములు కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకల్లో రాష్ట్ర సాంస్కృతిసారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో దేవాలయాలు కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ గ్రామ సర్పంచ్‌లు మాసం శాలినిసాగర్, బోట్ల కిషన్, రుద్రవరం లక్ష్మీసాయికుమార్, మర్రి కొండయ్య, ఉపసర్పంచ్ తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ననుమాల రవీందర్, వాల అంజిత్‌రావు, పంజాల శ్రీనివాస్, మధు, ఆరెల్లి సంపత్‌గౌడ్, పిట్టల మధు, దండబోయిన శేఖర్, పురం అనిల్, రామస్వామి,పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో వైభవంగా సీతారాముల కళ్యాణం

**- హాజరైనా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు**

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి, హిమ్మత్ నగర్ తో పాటు పలు గ్రామాల్లో సీతారాముల కళ్యాణం గురువారం వైభవంగా జరిగింది. కాగా రెడ్డిపల్లి గ్రామంలో కర్ర భగవాన్ రెడ్డి, కర్ర రాజా మల్లారెడ్డి లు, హిమ్మత్ నగర్‌లో నల్లకొండాల్ రెడ్డి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించగా వందలాది భక్తుల నడుమ వేద మంత్రోచ్చారణలతో పండితులు కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. కాగా రెడ్డిపల్లిలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ బల్మూరి వెంకట్ హాజరై సీతారాముల కళ్యాణంలో పాల్గొన్నారు. ఆయన వెంట మండల నేతలతో పాటు మండల నేతలు హాజరయ్యారు.

## స్వామివారికి పుస్తె మట్టెలు, పట్టు వస్త్రాలు సమర్పించిన సర్పంచ్



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండలంలోని వెల్ది గ్రామంలోని శ్రీచెన్నకేశవఈశ్వరస్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా గురువారం నిర్వహించారు. సీతారాములు కళ్యాణ మహోత్సవానికి గ్రామసర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయకుమార్ పుస్తెమట్టెలు, పట్టు వస్త్రాలు అందజేశారు. ముందుగా దేవాలయంలో పూజారి వెంకటసత్యనారాయణ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాములు కళ్యాణం వైభవంగా నిర్వహించారు. గ్రామసర్పంచ్ రుద్రారం లక్ష్మీసాయికుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రుద్రవరం పద్మప్రభాకర్, ఉపసర్పంచ్ ననుమాల రవీందర్, వార్డు సభ్యులు బాబురావు, గంగారం, పద్మ, హేమలత, ఇంద్ర, రమా, కుమార్, రాజయ్య, గ్రామ నాయకులు పెంచాల కిషన్‌రావు, పోలు శ్రీనివాస్, పోచంపల్లి మహేష్, రాజు, ప్రసాద్, ప్రవీణ్, వీరేశం, చంద్రమౌళి, రమణాచారి, పరశురాములు, పెంచాల శ్రీనివాస్, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# రాములోరి పెండ్లికి కిక్కిరిసిన భక్తులు

## గ్రామాల్లో వెల్లివిరిసిన రామ భక్తి సంబరాలు

## పసందైన వంటాకాలతో వివాహ వేడుక భోజనాల

చిగురుమామిడి, ప్రభాతవార్త

కళ్యాణం చూతం రారండి, శ్రీ సీతారాముల కళ్యాణం అంటూ గ్రామాల్లో డీజే ధ్వనులతో మార్మోగాయి. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం రోజున చిగురుమామిడి మండలంలో పలు గ్రామాల్లో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా, కమనీయంగా, రమణీయంగా కన్నుల పండువగా సాగింది. ఈ వేడుకల్లో సీతారాముల విగ్రహాలను అందంగా పూలతో అలంకరించి, వివాహ వేడుకకు ముస్తాబు చేశారు. వివిధ గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. వేదపండితుల వేదమంత్రాల సాక్షిగా స్వామివారి కళ్యాణం జరిగింది. కళ్యాణం అనంతరం గ్రామ పురవీధుల్లో సీతారాముల విగ్రహాలను హనుమాన్ భక్తుల నృత్యాలతో భక్తుల దర్శనార్థం ఊరేగింపు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో బాటు పసందైన వంటకాలతో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బెజ్జంకి






లక్ష్మన్, ఉపసర్పంచ్ ముక్కెర పద్మ-సదానందం, సుందరగిరిలో ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఉపసర్పంచ్ జంగ శ్రీనివాస్‌రెడ్డి, చిన్న ముల్కనూర్‌లో సర్పంచ్ ముప్పిడి వెంకటనర్సింహారెడ్డి, ఎంపిటిసి పెసరి జమున-రాజేశం, ఉప సర్పంచ్ నరేష్, సీతారాంపూర్‌లో వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి తదితరులు కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ముదిమాణిక్యం, ఇందుర్తి, రేకొండ, పీచుపల్లి గ్రామాల్లో కూడా సీతారాముల కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.

## కమాన్‌పూర్‌లో రక్తదాన శిబిరం

కమాన్‌పూర్, ప్రభాతవార్త



బిఆర్ఎస్ నాయకులు ఇనగంటి రామారావు జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు గురువారం మండల కేంద్రంలోని అంగడి బజారులో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఓరుగల్లు వాలంటరీ బ్లడ్ సెంటర్ వారి నేతృత్వంలో ఈ శిబిరాన్ని చేపట్టారు. 40 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలకు ఓఆర్ఎస్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, సిద్ధిపల్లె సర్పంచ్ తాటికొండ శంకర్, నాయకులు పీట్ల గోపాల్, బొమ్మగాని అనిల్ గౌడ్, నీలం శ్రీనివాస్, గడప క్రిష్ణమూర్తి, బొజ్జ రాజాసాగర్, జాబు సతీష్, మేడగోని విజయ్, ఆదివరహ స్వామి ఆలయ డైరెక్టర్లు, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త




మండలంలోని హనుమాన్ ఆలయాల ఆవరణలో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గురువారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డోలు వాయిద్యాల మధ్య సీతారాముల ఉత్సవ విగ్రహాలతో ఎదుర్కోలు కార్యక్రమాలు చేపట్టారు. ఆయా గ్రామాల్లో హనుమాన్ ఆలయాల ఆవరణలో వేసిన పచ్చని పందిర్ల కింద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సీతారాముల విగ్రహాలను నెలకొల్పినారు. వేద మంత్రాల మధ్య కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించడంతోపాటు అన్నదానం చేపట్టారు. శ్రీరామనవమి వేడుకలను మండల కేంద్రంతోపాటు జూలపల్లి, గుండారం, పేరపల్లి, రొంపికుంట, నాగారం, లింగాల సిద్దిపల్లె, పెంచికల్‌పేట గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమాల్లో మండల, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధిక సంఖ్యలో భక్త జనులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త

యైటింక్లయిన్‌కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంను గురువారం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, ఆర్జీ 2 జిఎం ఎ.మనోహార్ సవితా దంపతులు ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు జగన్నాథాచార్యులు స్వామివారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. కల్యాణ వేడుకలను తిలకించేందుకు కార్మిక కుటుంబాలు, పలు కాలనీలవాసులు, భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కల్యాణం అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను ఆర్జీ 2 యాజమాన్యం వారు చేపట్టారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ దంపతులు, ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్



రెడ్డి, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, జెఈ, ఆలయ కోశాధికారి రాధాక్రిష్ణ, కాలనీలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందనున్న జిఎంకు ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త



సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ పదవీ విరమణ పొందనున్న సందర్భంగా జిడికె 11వ గని కార్మికులు, అధికారులు, యూనియన్ల నాయకులు గురువారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి సన్మానం చేశారు. అనంతరం ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా కంటిన్యూస్ మైనర్ ఆపరేటర్స్, రామ్‌కార్, షటిల్ కార్ ఆపరేటర్స్, కోల్ కట్టర్‌లకు పదోన్నతి పత్రాలను జిఎం అందజేశారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, ఏజంట్ చిలక శ్రీనివాస్, మెనేజర్ నెహ్రూ, సేఫ్టీ అధికారి సురేష్, పిట్ ఇంజనీర్ రాజాబాబు, హనుమాన్ దాస్, పిట్ సెక్రటరీ నాయిని శంకర్, డివైఎస్పీ వసంత్ కుమార్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, ఇతర అధికారులున్నారు.

## జెబిసిసిఐ శాశ్వత మెంబర్‌గా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్

గోదావరిఖని, ప్రభాతవార్త




జెబిసిసిఐ శాశ్వత మెంబర్‌గా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నియమితుయ్యారు. ఏప్రిల్ 18, 19 తేదీలలో 9వ దఫా జెబిసిసిఐ బోర్డు మీటింగ్‌కు ఐఎన్‌టియుసి పాల్గొననుంది. దీనికి ధృవీకరిస్తూ కోల్ ఇండియా ఇన్విటేషన్ పంపినట్లు జనక్ తెలిపారు. సింగరేణి సంస్థ నుంచి సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ శాశ్వత మెంబర్‌గా ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

శ్రీరామనవమి వేడుకలను మండల కేంద్రంతోపాటు జూలపల్లి, గుండారం, పేరపల్లి, రొంపికుంట, నాగారం, లింగాల సిద్ధిపల్లె, పెంచికల్‌పేట గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమాల్లో మండల, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధిక సంఖ్యలో భక్త జనులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కల్యాణం

పెద్దపల్లి, ప్రభాతవార్త



శ్రీరామనవమి సందర్భంగా పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో కన్నుల పండుగగా శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం జరిగింది. ఈ కల్యాణ మహోత్సవానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని స్వామివారి కల్యాణాన్ని భక్తులతో కలిసి తిలకించారు. పెద్దపల్లి నియోజక వర్గంలోని ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో, మంచి పాడి పంటలతో జీవిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్వామివారిని ఎమ్మెల్యే వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆంజనేయ స్వామి మాలాధారులు, గ్రామ సర్పంచ్‌లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

# డివిజన్‌లో అంగరంగ వైభవంగా 'శ్రీరామ నవమి వేడుకలు'

## -వేదమంత్రోచ్చరణాల మధ్య సీతారామ కళ్యాణం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్‌లోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండల కేంద్రాలతో పాటు మండలాల్లోని అన్ని గ్రామాల్లోని పలు ఆలయాల్లో శ్రీరామ నవమి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. పట్టణంలోని శ్రీకోదండ రామాలయంతో పాటు అభయహస్తహనుమాన్ ఆలయం, గోల్ హనుమాన్ ఆలయం, కాశీబాగ్, మార్కండేయ ఆలయం, భక్త హనుమాన్ మందిరం, శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఆలయం, ఒంకారేశ్వర ఆలయం, చేన్నకేశవనాథ స్వామి ఆలయాల్లో అర్చకులు ఉదయం వేళల్లో సీతారాములకు వేద మంత్రోచ్చరణాల మధ్య అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల కళ్యాణంను ఘనంగా జరిపారు.



కాగా పట్టణంలోని ఖాదీ ఆవరణ నుండి కోదండరాముడిని పల్లకిపై ఊరేగింపుగా ఎదుర్కొంటూ పట్టణ పురవీధుల గుండా శ్రీ కోదండ రామాలయం వరకు తీసుకరాగా ఇట్టి పల్లకి సేవలో స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొని స్వామి వారి పల్లకిని మోసారు. అనంతరం రామాలయంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసార్‌రావు-సరోజనమ్మ దంపతులు పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ ధరాన్ని కాపాడటంలో రాముడిని మించిన దేవుడు లేడని ప్రతి ఒక్కరు రాముడిని ఆదర్శంగా తీసుకుని ధర్మంగా జీవించాలన్నారు. ప్రతి విషయంలో శ్రీరాముడు ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. కాగా పట్టణంలోని ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని తిలకించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. కాగా భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. అలాగే ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, ఆర్డీఓ వినోద్‌కుమార్, వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, భక్తులు, ఆలయ కమిటి సభ్యులు, హనుమాన్ దీక్ష పరులు, తదితరులు పాల్గొన్నారు.

### మెట్‌పల్లి మండలంలో...

మండలంలోని ఆత్మకూర్, జగ్గాసాగర్ ,మెట్లచిట్టాపూర్, వెంపేట్ గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం గురువారం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారి పట్టు వస్త్రాల ఊరేగింపు, నవగ్రహారాధాన, పుణ్యాహవచనం, హోమం, పూర్ణహుతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన ఏర్పాటు చేశారు. అలాగే జగ్గాసాగర్‌లోని రామాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఇల్లెందుల కృష్ణమాచారి పుస్తెమట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చౌట్‌పల్లి లావణ్య అంజయ్య, బద్దం సుగుణ రాజేష్, శేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నేరెళ్ళ శ్రీధర్, ఎంపిటిసిలు తుమ్మల పుష్పరాజరెడ్డి, బోగ వందన-గంగాధర్, ఆలయ అధ్యక్షుడు తిపిరెడ్డి జీవన్‌రెడ్డి, విడిసి అధ్యక్షుడు ముదాం రమేష్, అర్చకులు మునుగోటి మోహన్‌శర్మ, రవిశర్మ, దుద్దుల తిరుపతి, ఆలయ కార్యవర్గం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### మల్లాపూర్‌లో...

మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు వాల్గొండ, సిర్పూర్, ఫ్యాక్టరీ చిట్టాపూర్, రేగుంట గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో గురువారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. కాగా వాల్గొండలోని పురాతన రామాలింగేశ్వర ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు పట్టు వస్త్రాలను అందజేశారు. అలాగే వాల్గొండ, సిరిపూర్, ఫ్యాక్టరీ చిట్టాపూర్ గ్రామాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా భక్తులు ఆధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. ఆయా ఆలయాల్లో ఆలయ కమిటిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, భక్తులు, ఆలయ కమిటిల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### ఇబ్రహీంపట్నంలో...

శ్రీరామ నవమి సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల కే ంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆయా ఆలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఇట్టి కళ్యాణ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి ఆశీస్సులు పొందారు. కాగా భక్తులకు ఆలయ కమిటిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయా కార్యక్రామల్లో ఆలయ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చిల్వాకోడూర్‌లో ఘనంగా సీతారాముల కళ్యాణం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శ్రీరామనవమి సందర్భంగా చిల్వాకోడూర్ గ్రామంలో గురువారం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆల యంలో సీతారామ కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది .ఆలయంలో గ్రామ ప్రజలు తీర్థ ప్రసా దాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిట కిట లాడింది. అనంతరం అన్నదాన కార్యక్రమం ని ర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ కె.వి రవీంధర్ పద్మావతి ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి తిరుపతి, కమిటీ సభ్యులు, కమిటీ నిర్వాహకులు, ఆలయ పూజారులు నవీన్‌శర్మ, భాస్కర్, తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ జిల్లా అధ్యక్షులు కందుకూరి పూర్ణచందర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మంత్రి సతీమణి స్నేహలత

ఎండపల్లి,ప్రభాతవార్త :



ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాయలంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న రాములోరి కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి హాజరైన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి, ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత.

## గొల్లపల్లిలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో చైత్ర శుద్ధ నవమి గురువారం నాడు గొల్లపల్లి, రాఘవపట్నం, రాపల్లి, వెనుగుమట్ల, లక్ష్మీపూర్ గ్రామాలలో సీతారాముల కళ్యాణం వేద మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. కళ్యాణ మహోత్సవాన్ని అశేష జనవాహిని మధ్య కన్నుల పండుగగా అత్యంత శోభాయమానంగా సాగింది. భక్తుల జయజయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. తలాంబ్రాలు, స్వామి, సీతమ్మకు పట్టు వస్త్రాలు, పుస్తె, మట్టెలతో వేద పండితులు సుమారు రెండు గంటల పాటు రాములోరి పెళ్లి తంతును జరిపించారు. భక్తుల రామనామ స్మరణతో గొల్లపల్లి మండలలోని రాములోరి ఆలయ ప్రాంగణం మారుమోగ్రింది. వేసవికాలం దృష్ట్యా గుట్టపైన భక్తుల కోసం చలువ పందిల్లు వేయడంతో పాటు తాగునీటి వసతిని కల్పించారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై రాములోరి కళ్యాణాన్ని తిలకించారు. రాత్రి స్వామి వారి శోభయాత్రను అంజన్న దీక్షా స్వాములు, భక్తులు వైభవంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు ఆలయంలో ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా అర్చకులు గోత్రనామాధులతో అర్చన చేసి ఆశీర్వదించారు. కళ్యాణానికి హాజరైన భక్తులు ఆంజనేయస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు భోజన వసతి కల్పించారు.

## కొత్తపేట గ్రామంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూజలు

ఎండపల్లి,ప్రభాతవార్త :



శ్రీరామనవమి సందర్భంగా జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేంధర్‌రెడ్డి, వెల్గటూర్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూదరి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రాల శ్రవణ్‌రెడ్డి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దినేష్, ఉపాధ్యాక్షుడు వేముల రాజేష్, ధర్మపురి యువజన విభాగం అధ్యక్షుడు రందేని మొగిలి సీపతి సత్యనారాయణ, ఆశెట్టి శ్రీనివాస్, చిలుముల లక్ష్మణ్, స్తంభంకాడి గణేష్, రఫీయొద్దీ న్, సుముక్, శ్రీకాంత్, పాలోజి శ్రీనివాస్, హరీష్, కోడి రాజు ం ఒడ్డి, మహేంధర్‌రెడ్డి, సతీ ష్‌రెడ్డి, అరుణ్‌రెడ్డి, గూడరాజిరెడ్డి, గ ంగయ్య, రవి, రాజేశం, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా బుధవారం రాత్రి 40వ డివిజన్ అధ్యక్షులు దూళికట్ట సతీష్ ఆధ్వర్యంలో అశోక్ నగర్ యువకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి, స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ల క్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని కోరారు. మహమ్మద్ తాజ్, మహమ్మద్ సాజిద్, మోకీద్‌లతోపాటు దాదాపుగా వంద మంది పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఎండి.ముస్తాఫా, మహంకాళి స్వామి, గట్ల రమేష్, తాళ్లపల్లి యుగేంధర్, వీరబోయిన రవి యాదవ్, కొమ్ము శ్రీనివాస్, దూళికట్ట కుమార్, కౌటం సతీష్, గాలిపల్లి రాజేష్, సాగర్, నాగరాజు తదితరులున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**- కళ్యాణానికి తరలివచ్చిన అశేష భక్తజనం**





**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట మండల కేంద్రంలో చైత్రశుద్ధ నవమి గురువారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణం వేదమంత్రోచ్చరణలు, జై శ్రీరామ్ అంటూ తరలివచ్చిన అశేష భక్త జనవాహిని నడుమ కన్నుల పండువగా, అత్యంత శోభాయమానంగా సాగింది. కళ్యాణానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హాజరై ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించారు. ఉదయం 9 గంటలకు ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలు జరుగగా 10 గంటలకు ఎదురుకోళ్ల కార్యక్రమాన్ని



నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు దేవాలయ సమీపంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణానికి తరలివచ్చిన భక్తులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లను చేశారు. అదే విధంగా జిల్లా అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు దూరం నుంచి రాములవారి కళ్యాణాన్ని తిలకించేలా పెద్ద ఎల్ఈడి తెరలను ఏర్పాటు చేశారు. కళ్యాణ మహోత్సవానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ ఆర్‌డిఓ హరిసింగ్ తదితరులు హాజరై పట్టు వస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో ఎక్కడా శాంతిభద్రతలు తలెత్తకుండా పోలీస్ సిబ్బంది, అధికారులు పటిష్టమైన ఏర్పాట్లను చేశారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, జడ్పీటీసీలు, ఎంపిపిలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** శ్రీరామనవమి సందర్భంగా కరీంనగర్ నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో గురువారం జరిగిన శ్రీ సీతా రామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని చైతన్యపురిలో గల శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఆయన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్‌తో కలిసి హాజరై వేడుకలను తిలకించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా ప్రజలకు ఆయన శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు శ్రీ సీతారాముల వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. నగరంలోని శివాజినగర్ హనుమాన్ దేవాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో హాజరుకాగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఆయన తిలకించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల జయపాల్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. కరీంనగర్ కమాన్ రోడ్‌లో గల శ్రీ రామేశ్వరాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొనగా ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి అనంతరం ఘనంగా సత్కరించారు. నగరంలోని సప్తగిరి కాలనీలో గల శ్రీ కోదండ రామాలయంలో ఘనంగా జరిగిన శ్రీరామనవమి వేడుకలలో ఆయన కార్పొరేటర్లు, వివిధ సంఘాల ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కొత్త జయపాల్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆలయంలో బిజెవైఎం జిల్లా కార్యదర్శి జెపెల్లి ధీరజ్, నాయకులు సచిందర్ రెడ్డిని ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తపల్లి పట్టణంలో గల శ్రీ రామాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో సైతం ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట మైత్రి ఛానల్ ఎండి సుజన్ రావు, ఎంపిటిసి జమున, సర్పంచులు మంజుల, మిత్ర మండలి సభ్యులు గుర్రం రాజిరెడ్డి, అక్కెనపల్లి నాగరాజు, వెంకట్ రెడ్డి, బాసవేని శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్జీ3లో ఆదరణ కోల్పోతున్న ఐఎన్‌టీయూసీ

**- ఏక పక్ష నిర్ణయాలు, ఓటెద్దు పోకడలు.?**

**- ఏళ్ళుగా కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో చిచ్చు**

**- కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆరోపణలు సైతం**

**- తెరపైకి కీలక నేతకు పట్టందో పునర్వైభవం..?**

**రామగిరి, మార్చి30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి అనుబందీంగా కొనసాగుతున్న జాతీయ కార్మిక యూనియన్ ఐఎన్‌టీయూసీ పూర్వం నుంచి కార్మికుల పక్షాణ పోరాడింది. ఫలితంగా అనేక హక్కులు సాధించింది. అయితే గత రెండు సంవత్సరాలుగా ఆర్జీ3 ఏరియాలోని ముఖ్య నాయకుడు తన ఏక పక్ష నిర్ణయాలు తీసుకుంటున్నాడని పలువురు కార్మికుల, నాయకుల నుంచి విమర్శలు వెలువడుతున్నాయి. గతంలోని ఓసిపి2 ఫిట్ సెక్రటరీగా కొనసాగిన తాళ్ళపల్లి నారాయణగౌడ్‌ను తొలగించే క్రమంలో గౌరవ పదంగా మారో పదవిని ఇవ్వలేదని, అలాగే తదితర నాయకుల పదవుల తొలగింపుల క్రమంలో గౌరవం ఇవ్వలేదని ఏక పక్షం నిర్ణయాలని పలువురు వాపోతున్నారు. అదే విధంగా కార్మిక మహిళలకు కాకుండా, పలువురు మహిళలకు యూనియన్‌లో వివిధ కీలక పోస్టులు ఇవ్వడమంటున్నారు. కార్మికుల సమస్యలపై గాలికొదిలేసి అధికారులకు వినతి పత్రాల సమర్పణ ఫోటో పోజులతో కాలం వెల్లదీత జరుగుతుందని పలువురు కార్మికులు గుసగుసలాడుకుంటున్నారు. లోలోపాల సంబంధిత యాజమాన్యంతో లోపాయికారి ఒప్పందం ఏరియా ముఖ్య నేత చేసుకున్న వ్యవహార శైలీ పనితీరు కనిపిస్తుందని కార్మికుల్లోంచి అనుమానం వినిపిస్తుంది. అదే విధంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ముఖ్య నేత ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు లేటర్లతో, పార్టీ, యూనియన్ పలుకుబడితో నిబంధలనకు విరుద్ధంగా తన అనుచరులకు కింది క్వార్టర్ల మార్పులు, చేర్పులు, డిప్యూటేషన్లకు పైరవీలు, డ్యూటీ విధి నిర్వహణ సమయంలో ఇతరాత్ర పనుల చక్కద్దిదుకోవడం జరుగుతుందని వివిధ నాయకులు అనుకుంటున్నారు. దీంతో కార్మిక, ఇతరాత్ర సమస్యపై ప్రశ్నించాల్సిన సందర్బాలో యాజమాన్యం ముందు ఏరియా యూనియన్ పలుకుబడిని సలేండర్ చేశాడని సొంత యూనియన్‌లోని స్థానిక సీనియర్ నాయకులతో పాటు, పై నాయకుల, నుంచి వినిపిస్తుందని కార్మికలోకం నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఈరోజు చేప్పటనున్న నూతన కమీటిలో సమర్థవంతమైన నూతన ఉపాధ్యక్షునికి చోటు కల్పించాలని, ప్రసుత్త ముఖ్య నాయకున్ని పక్కన పెట్టి రాబోయ్యే కార్మిక ఎన్నికల్లో గుర్తింపును దక్కించి, అదే విధంగా అనంతరం వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలుపుకు కృషి చేసే క్రమశిక్షణ గల నాయకున్ని ఎంపిక చేస్తారో...లేకా కార్మికుల పనులపై వసూల్ చేసి తల కొంత వాటా పంపిణి చేసే నాయకున్ని ఎంపిక చేస్తారో... లేకా కార్మికు గుర్తింపుకు చేయాల్సిన కృషి పక్కన పెట్టి వచ్చే స్థానిక ఎంపిటిసి ఎన్నికల్లో తన కుటుంబ సభ్యుల టికెట్ కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో చిచ్చు పెడుతున్న వారికే మళ్ళీ పట్టం కడతారో... చూడాలని కార్మిక వర్గం చర్చించుకుంటుంది.

**వసుల్లపై అంతర్గత విభేదాలు..:** అయితే గతంలో కొందరు కార్మికులు ఏఎల్పి నుంచి ఓసిపి2 కి పునరావసం కింద డిప్యూటేషన్‌పై వచ్చారు. వారికి ఇక్కడే పర్మినెంట్ పోస్టింగ్ కొరకు, తదితర కార్మికుల పనుల చక్కదిద్దడంకు రూ...వేల వసూల్ చేసినట్టు సంబంధిత కార్మికుల, సొంత యూనియన్‌లోని పులువురు నాయకుల్లోంచి వినిపిస్తుంది. అయితే దీనిపై గతంలోనే కథనాలు కూడా వచ్చాయి. ఈక్రమంలో విచారణ చేస్తామని చెప్పిన సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆ దశగా పూర్తి చేయకపోవడంతో పైనాయకత్వంపై కూడా అనుమానాలు వ్యక్తమైతున్నాయి. అయితే ఈ వ్యవహారంలో వేలు ఇచ్చిన కార్మికులు పనులు కాకపోవడంతో తిరిగి ఇవ్వాలని డిమాండ్ కూడా జరుగుతున్నట్టు తెలుస్తుంది. ఈక్రమంలో నేనేం ఒక్కడినే తీసుకోలేదు. పైవారికి కూడా వెళ్లాయి వెళ్ళి అడగండి అంటూ గాభీర్యం ప్రదర్శించడం ఆర్జీ3 ఏరియాలోని ముఖ్య నాయకునికే చెల్లుతుందని పలువురిని పలువరు వాపోతున్నారు. ఈ వ్యవహారంతో ఏరియాలోని యూనియన్ నాయకుల్లో విభేదాలు సైతం వెలువడుతున్నాయి. అయితే ఈ వ్యవహారం వెనుకాలో యూనియన్‌లోని ఓ పెద్ద తలకాయ వున్నట్టు, ఆ తలకాయకు కొంత మొత్తం ముట్టినట్టు పలువురు చర్చించుకుంటున్నారు. దీంతో స్థానికంగా నాయకుల్లో అంతర్గత విభేదాలు ఏర్పాడుతున్నాయి.

### ఏళ్ళుగా కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో చిచ్చు...?

కాంగ్రెస్ పార్టీ అనుంబంధంగా కొనసాగుతున్న ఐఎన్‌టీయూసీలో ఏరియాలో ముఖ్యనాయకునిగా ఎవరు లేని దిక్కుతోచని పరిస్థితిలో మాత్రమే తానే దిక్కుగా కొనసాగుతున్నానని, ఏక పక్షంగా వ్యవహారంతో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే, కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నేతల్లో చిచ్చు పెడుతున్నారని కాంగ్రెస్ నాయకులు నేరుగానే ఆరోపింస్తున్నారు. దీంతో ప్రసుత్తం రామగిరి మండలంలోని కాంగ్రెస్ పార్టీలోని నాయకుఉ మూడు ముక్కలుగా చీలిపోయారని ప్రజల్లోంచి వెలువడుతుంది. ఫలితంగా సెంటీనరీకాలనీలో గల శ్రీపాద భవన్‌లో జరిగే వివిధ కార్యక్రమాల్లో అనేక సందర్బాల్లో మాటల యుద్ధం, ఓ సందర్బంలో చేతులకు పని పెట్టే సంఘటన చోటు చేసుకోవడంతో పాటు శ్రీపాద భవన్‌కి నిరంతరంగా తాళం వేసి ఆ తాళం ఐఎన్‌టీయూసీలో ఏరియాలో ముఖ్యనాయకుని కనుసన్నల్లోనే ఉంటుంది. దీంతో గుడిలాంటి శ్రీ పాద భవన్ నిత్యం కార్మిక నాయకులతో, పార్టీ నాయకులతో కళకళలాడాల్సింది వెలవెల బోతుందని కాంగ్రెస్‌లోని కొందరు సీనియర్ నాయకులు ఆందోళన చెందుతున్నారు.

### కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆరోపణలు సైతం...?

మండలంలోని కాంగ్రెస్ పార్టీలో సరైన నాయకులు లేరని తానోక్కడినే కీలక నాయకుని అని దానికి నిదర్శనమే సి2క్వార్టర్ కేటాయింపని, అందులో వేల రూపాయాలతో అధునాతన పడక బెడ్డు, వివిధ స్థాయిలో కూర్చిల సమాకుర్చడమని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించడంతో పాటు పలువురితో కాంగ్రెస్ పార్టీలో అన్నదమ్ములా కొనసాగుతున్న వారిపై గూపులంటూ మాట్లాడి చిచ్చు పెడుతున్నాడని అనుకుంటున్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులతో, కాంగ్రెస్ పార్టీతో మన యూనియన్‌కి సంబంధం ఉండదని నేను చెప్పిన వారితోనే మాట్లాడాలని, వారినే పిలావాలి అని ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులకు తెలసి ఏం చేయాలని స్థితిలో కూరుకుపోయి రాబోయ్యే రోజుల్లో యూనియన్, పార్టీ పరిస్థితిపై తలలు పట్టుకుంటున్నారు. ప్రతి ఒక్కరితో కలుపుగోలు తనం లేకపోవడంతో అంటూ కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నాయకుల్లోంచి ఇటూ యూనియన్‌లోని ముఖ్య నాయుకుల్లోంచి చాటుమాటుగానే కాకుండా నేరుగా గత కొద్ది రోజుల క్రితం




ఐఎన్‌టీయూసీ ఏరియాలో ముఖ్య నాయకునిపై కాంగ్రెస్ ముఖ్య నేత ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు సీనియర్ నాయకులు వివరించినట్టు తెలుస్తుంది. అయిన కానీ చర్యలకు గైకొనకుండా కాసయాపానతో వచ్చే రోజుల్లో పరిస్థితిపై ఆందోళన చెందుతున్నారు.

### తేలాల్సిన ఆర్థిక లెక్కాలేన్నో..?

ఏరియాలో గత నాలుగేళ్ళుగా కొనాసాగుతున్న నాయకుడు బ్రాంచ్‌కి ఎక్కడి నుంచి ఎంత నిధులు వచ్చాయో.. ఎవరెవరు ఇచ్చారో.. దేనికి ఎంత ఖర్చులు.... శ్రీపాదభవన్ కీరాయిలేన్నో.. మాముళ్లు ఎన్నో, చందాలేన్నో.. సంబంధిత రిజిస్టార్, బ్రాంచ్ ఖాతా కూడా గత సంవత్సరం క్రితం ఒకేసారి పొందుపర్చి అప్పటినుంచి నుంచే అమలు జరుగుతుందని సమాచారం. అయితే కొన్ని అనాధికారికంగా వచ్చిన ఆర్థిక నిధులు.? తదితర పనుల పేరుతో చక్కద్దిడం ద్వారా, సి2 క్వార్టర్లో అధునాత సోపాలు తదితర సమకూర్పులని కార్మికలోకం మాట్లాడుకోవడంతో పాటు పార్టీలోకి ముఖ్య నాయకుల నుంచి తెలుస్తుంది. అయితే జాతీయ కార్మిక యూనియన్‌కి నాలుగేళ్ళగా వచ్చిన ఆర్థిక నిధుల లెక్కాలేన్నో తేల్చడం సాధ్యమైతదా అని పలువురు కార్మికులు చర్చించుకుంటున్నారు.

### తెరపైకి కీలక నేతకు పట్టందో పునర్వైభవం..?

అయితే ప్రసుత్తం ఈ రోజు ఆర్జీ3 ఏరియాలో వేసే నూతన కమీటిలో శ్రీపాద నుంచి అనుచరుడిగా, జిల్లాలోని సీనియర్ నాయకుడిగా, అందరిని కలుపుగోలుతో ముందుకు వేళ్ళే అందరికీ సుపరిచితుడు. గతంలో అనేక పదువులను సమర్ధవంతంగా నిర్వహించిన నాయకుడు. ప్రసుత్తం సింగరేణి రిటైర్మెంట్ ఉద్యోగి నాగేపల్లి నివాసి ఎల్లె రామ్మూర్తి తెరపైకి పూర్తి స్థాయిలో తీసుకచ్చి పట్టం కడితే వచ్చేకార్మిక ఎన్నికల్లో గుర్తింపుతో పాటు, స్థానిక ఎన్నికల్లో సిగరేణిలో గుర్తింపుతో కార్మికుల కీలక పాత్రతో మంథని గెలుపు సాధ్యమైదని కార్మిక లోకం నుంచి ఓ అభిప్రాయం వినిపిస్తుంది. అయితే ఈయన తెరపైకి రాకుండా యూనియన్‌లోని ప్రస్తుత ముఖ్యనాయకుడు పావులు కదుపుతుడంలో భాగంగా తనకు కుటుంబపరంగా బంధువైన రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నుంచి ఒత్తిడి తెస్తున్నట్టు వినికిడి. అయితే ఇదే జరిగితే రాబోయ్యే రోజుల్లో వచ్చే సంస్థలో యూనియన్‌కి గుర్తింపు కష్టమేనని పలువురు మేధావులు చర్చించుకుంటున్నారు. అయితే ఈ నిర్ణయం కార్మికులు అనుకున్నట్టు వెలువడకుంటే పలువురు మందు భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని యూనియన్ మారడంకు సిద్ధంగా పావులు కదుపుతున్నారని కార్మికులోంచి విశ్వసనీయంగా తెలుస్తుంది.